17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 21 ఏప్రిల్ 2024 | పేజీలు 13

## చంద్రబాబుని కలిసిన అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

విడిది కేంద్రంలో చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దగ్గుపాటి

దగ్గుపాటి కార్యాలయంలో అంబరాన్నంటిన చంద్రబాబు జన్మదిన వేడుకలు

వచ్చే జన్మదినం ముఖ్యమంత్రి హోదాలో ఉంటుందన్న దగ్గుపాటి



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పర్యటనలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుని అనంతపురం అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్, కోవెలమూడి నాని లతో కలిశారు. కణేకల్ క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన విడిది పాయింట్ లో చంద్రబాబును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అక్కడ చంద్రబాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, దగ్గుపాటి ప్రసాద్ లకు చంద్రబాబు కేక్ తినిపించారు. అనంతరం నియోజకవర్గానికి సంబంధించిన అంశాలపై చంద్రబాబు ఆరా తీశారు. అందర్నీ కలుపుకుని పోతూ.. ప్రచారం లో జోరు పెంచాలని సూచించారు. అనంతపురం అర్బన్‌లో భారీ మెజార్టీతో గెలవబోతున్నామని చంద్రబాబుకు దగ్గుపాటి ప్రసాద్ వివరించారు.

**దగ్గుపాటి కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు**

దగ్గుపాటి ప్రసాద్ కార్యాలయంలో టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదిన వేడకలు ఘనంగా జరిగాయి. భారీగా తరలివచ్చిన నాయకులు,

మిగతా 3లో

## వ్యయ పర్యవేక్షణ టీంల మధ్య సమన్వయం ఉండాలి

- వ్యయ పర్యవేక్షణపై సంపూర్ణమైన అవగాహన ఉండాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో వ్యయ పర్యవేక్షకు సంబంధించి ఏర్పాటు చేసిన ఏఈఓలు, వి.ఎస్.టీ, వి.వి.టీ, ఎస్.ఎస్.టీ, అకౌంటింగ్ టీమ్ు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ కు మధ్య పూర్తి స్థాయిలో సమన్వయం ఉండాలని అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే ఐ.ఆర్.ఎస్ (సీనియర్ అధికారి) ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శనివారం ఎక్స్పెండిచర్ మానిటరింగ్ (వ్యయ పర్యవేక్షణ)పై ఏఈఓలు (అసిస్టెంట్ ఎక్స్పెండచర్ అబ్జర్వర్స్), వి.ఎస్.టీ ( వీడియో సర్వేలెన్సు టీమ్స్), వి.వి.టీ (వీడియో వీవింగ్ టీమ్స్), అకౌంటింగ్ టీమ్లకు మరియు ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) మరియు పెయిడ్ న్యూస్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్.ఎస్.టీ (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్)లకు పునఃశ్చరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గంకు సంబంధించిన ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ (ఎన్నికల వ్యయ పరిశీలకులు) విలాస్ వి.షిండే ఐ.ఆర్.ఎస్ (సీనియర్ అధికారి), జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ (ఎన్నికల వ్యయ పరిశీలకులు) నితిన్ అగర్వాల్ ఐ.ఆర్.ఎస్ (సి.సి.ఈ), జిల్లాలోని అనంతపురం అర్బన్, రాప్తాడు, సింగనమల, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు రాందాస్ టి.కాళే,

మిగతా 3లో





## సందడిగా పరిటాల సునీత నామినేషన్

సందడిగా మాజీ మంత్రి పరిటాల సునీత నామినేషన్

రాప్తాడులో నామినేషన్ సందడి

నామినేషన్ వేసిన మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

ముందుగా యల్లమ్మ దేవస్థానం, పరిటాల ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు

రాప్తాడులోని తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేసిన సునీత, శ్రీరామ్

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో నామినేషన్ సందడి ప్రారంభమైంది. ఇప్పటికే ప్రచారంలో దూసుకెళ్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత నామినేషన్ వేశారు. ఆమెతో పాటు ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా రామగిరి మండలం వెంకటాపురంలోని ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబసభ్యులతో కలిసి పరిటాల రవీంద్ర ఘాట్ లో కూడా పూజలు నిర్వహించారు. అలాగే పరిటాల ఘాట్ దగ్గర నామినేషన్ పత్రాలపై సంతకాలు చేసి, రాప్తాడు తహసీల్దార్ కార్యాలయంలో పరిటాల సునీతతో పాటు శ్రీరామ్ ఒక్కో సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

02



## మైనార్టీల అభివృద్ధి వైసీపీతోనే..

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

- వైసీపీలోకి చేరిన టిడిపి మైనార్టీ నాయకులు జైన్, చాంద్ బాషా

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్:** ముస్లిం మైనార్టీల అభివృద్ధి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం నగరంలోని రెండో రోడ్ కు చెందిన టీడీపీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి జైన్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చాంద్ బాషా తోపాటు పలువురు ముస్లిం మైనార్టీలు ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి సమక్షంలో చేరారు. వారందరికీ వైసీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తూ వారి వెనుకబాటుకు చంద్రబాబు కారణమయ్యారన్నారు. అందుకే చంద్రబాబు మైనార్టీ ద్రోహిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ విద్య, ఉద్యోగ అవకాశాల్లో 4 శాతం రిజర్వేషన్ కల్పించాలని గుర్తు చేశారు. ఫీజు రియంబర్స్ మెంట్ ద్వారా ఎంతో మంది నిరుపేద మైనార్టీల పిల్లలు ఉన్నత చదువులు

మిగతా 2లో

## అభివృద్ధి చేయడం కోసమే ఇక్కడికి వచ్చా!

ఎద్దులబండి ఎక్కి ప్రచారం చేసిన అమిలినేని



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా మండలం మల్లిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎద్దుల బండి ఎక్కి రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కళ్యాణ దుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్తులు పూలవర్షం కురిపించి ఘుజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి మాత్రమే ఇక్కడకు వచ్చాను తప్ప అవినీతి చేసి సంపాదించడానికి రాలేదని, బీటీపీ కాలువ పూర్తి చేసి నీటిని అందించి ఈ ప్రాంత ప్రజల ఋణం తీర్చుకుంటానన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలి, అందులో ప్రతి గ్రామానికి తాగు నీరు ఇస్తాం, అవసరమైన చోట మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తానని, పరిశ్రమలు తెచ్చి వలసలు వెళ్లిన వారిలో కొంద రికైనా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు

02



కూటమికి ఓటు వేస్తే మనం కోరి కరువు తెచ్చుకున్నట్లే

## కూటమిని ఓడించండి

ఎన్నికల ప్రచారంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

**కదిరి, మేజర్ న్యూస్:** చంద్రబాబు 14 సంవత్సరాల పాలనలో రైతాంగంతో సహా ఏ వర్గం ప్రశాంత జీవనం గడిపిన క్షణాలు కనపడవు. ఇందుకు కారణం చంద్రబాబు అధికారం చేపట్టిన ప్పుడు నిరంతరం కరువు, కాటకాలతో ప్రజలు విలవిలలాడిన సంఘటనలెన్నో చూశా మని కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ఓటర్లతో పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 15వ వార్డు నిజాంవలి కాలనీలో కౌన్సిలర్ ఇలాహి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహించిన గడప గడపకు ఎన్నికల ప్రచా రంలో ఎమ్మెల్యే అభ్యర్థి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ...మరో వైపు కూటమి అభ్యర్థులకు ఓటు వేస్తే కోరి కరువు తెచ్చుకున్నట్లేనని వార్డులోని ఓటర్లను హెచ్చరించారు. సీఎం జగనన్న అధికారం చేపట్టినప్పటి నుండి సంక్షేమం అందుకున్న ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవిస్తుండగా, రైతాంగం సైతం పాడి పంటలతో సుభిక్షంగా ఉంటూ ప్రశాంత జీవనం

మిగతా 02

కనీసం ఒక్క ఎకరాకు సాగునీరు అందించని వైనం

## అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయడమే తోపుదుర్తి లక్ష్యం

లక్ష ఎకరాలకు నీళ్లు అన్నావ్.. సెంటు భూమికి కూడా నీరు ఇవ్వలేదు

ఎస్సీలు, బీసీలపై చేసిన దాడులకు ప్రతిఫలం అనుభవిస్తావ్

నువ్వు చెత్త అన్నావ్.. మేము బంగారు చేసి చూపిస్తాం

ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు

ప్రత్యేక జీఓల ద్వారా చెరువులు నింపిన చరిత్ర మాది : సునీత

పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు.. గ్రామాల్లో పెరుగుతున్న ఆదరణ



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చానన్నావ్... కనీసం నియోజకవర్గంలో ఒక్క సెంట్ భూమిని కూడా తడపలేదని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాప్తాడు మండలంలో ఆమె విస్తృతంగా పర్యటించారు. గాండ్లపర్తి, వరిమడుగు, బండమీదపల్లి, మరూరు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. గ్రామాల్లో బాణ సంచాకాల్చి, గజమాలలతో, పూల వర్షంతో సునీతకు స్వాగతం పలికారు.

మిగతా 03

04

## పెన్నమ్మ ఘోష..

- జిల్లా సరిహద్దులు దాటుతున్న పామిడి పెన్నా నది ఇసుక...
- అడుగంటుతున్న భూగర్భ జలాలు...
- వాపోతున్న రైతన్నలు... పామిడి పట్టణంలోనూ తాగునీటి కష్టాలు...



## కుటుంబ కలహాలతో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవాలనుకున్న యువతిని డయల్-100 సమాచారంతో కాపాడిన పోలీసులు

### సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరం నిర్మలానందనగర్ కు చెందిన ఓ యువతి బీటెక్ రెండవ సంవత్సరం చదువుతోంది. కాలేజీకి వెళ్లొస్తానని చెప్పి నిన్న ఇంటి నుండీ వెళ్లిపోయింది. సాయంత్రమైనా తిరిగి రాకపోయేసరికి ఆందోళన చెందిన ఆ యువతి తల్లిదండ్రులు డయల్ – 100 కు సమాచారం అందించారు. పి.సి.ఆర్ సి.ఐ దేవానంద్ వెంటనే అప్రమత్తమై టెక్నాలజీని వినియోగించి ఆ యువతి ఆచూకీ గుర్తించారు. ఆ యువతి గుంతకల్లు రైల్వేస్టేషన్ సమీపంలోని ట్రాక్ పై ఉన్నట్లు గుర్తించి వెంటనే గుంతకల్లు ఒన్ టౌన్ సి.ఐ రామసుబ్బయ్యకు సమాచారం వేశారు. హుటాహుటిన ఒన్ టౌన్ పోలీసులు, బ్లూకోల్ట్స్ పోలీసులు ఆ యువతి ఉన్న ప్రదేశానికి వెళ్లి సురక్షితం చేశారు. ఆ యువతిని తొలుత గుంతకల్లులో ఉన్న ఆమె బంధువులకు.. ఆతర్వాత ఈరోజు ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. కుటుంబంలో తలెత్తిన చిన్నపాటి గొడవల వల్ల మనస్తాపానికి గురై ఆ యువతి ఆత్మహత్య చేసుకోవాలని గుంతకల్లు రైల్వే ట్రాక్ వరకు వెళ్లినట్లు విచారణలో వెల్లడైంది.

## నిరుద్యోగ యువతకు ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంగళూరులో కంప్యూటర్, ట్యాలీ కోర్సులో శిక్షణ, ఉద్యోగాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్, ట్యాలీ కోర్సు నందు నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ మరియు 100 శాతం ఉద్యోగ అవకాశము కల్పించడం జరుగుతుందని ఉన్నతి ఫౌండేషన్ అడ్మిషన్స్ కోఆర్డినేటర్ హరిప్రసాద్ తెలిపారు. 18 నుంచి 28 ఏళ్ల లోపు ఉన్న వారు అర్హులని తెలిపారు. పదవ తరగతి పాస్ ఇంటర్మీడియట్ డిప్లమో డిగ్రీ పాస్/ఫెయిల్ అయిన వారు అర్హులని తెలిపారు. వారికి బెంగుళూరులో 35 రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ సమయంలో భోజనంతోపాటు ఉచిత వసతి సౌకర్యాన్ని కల్పిస్తారన్నారు. శిక్షణ సమయంలో ట్యాలి, జీఎస్టీ, కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, వర్క్ ప్లేస్ ఎథిక్స్ లో అత్యుత్తమ శిక్షణను అందిస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి 100% వివిధ సంస్థలలో కనీస వేతనం 15 వేల తో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. మరిన్ని వివరములకు దయచేసి ఫోన్ చేయండి లిఫోన్ నంబర్లు: హరిప్రసాద్ 90004 87423, కావున నిరుద్యోగ యువత ఈ అవకాశమును ఉపయోగించుకోవలసినదిగా కోరడమైనది.

## టిడిపిలో చేరిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జోగి రాజేంద్ర తెలుగు దేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ అనుసరిస్తున్న విధానాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకు వెళ్తూ తెలుగుదేశం పార్టీని విజయపథంలో నడిపిస్తామని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** పామిడి పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తమ ప్రియతమ నేతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. పామిడి పట్టణం మొత్తం భారీ ఎత్తున ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తాం

### ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కంబదూరు మండలం కదిరిదేవరపల్లి గ్రామంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సతీమణి రమాదేవి, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కనీసం గ్రామాలలో కనీస వసతులు కూడా కల్పించకుండా కల్పించలేదని, తాగు నీరు, వీధి బల్బులు కూడా వేయించకుండా ఉన్నారంటే మరి గ్రామాల పరిస్థితి ఇంకెలా ఉంటుందో అర్థం చేసుకోవాలని, ఒక్క తెలుగుదేశం పార్టీతో మాత్రమే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మైనార్టీల అభివృద్ధి వైసీపీతోనే..

▸▸ మొదటి పేజీ తరువాయి

అభ్యసించి నేడు ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. ఇదే తరహాలోనే మైనార్టీలకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారన్నారు. అధికారం కోసం బిజెపితో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు మరోసారి మైనార్టీలను మోసగించేందుకు కుటిల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. టిడిపికి ఓటు వేస్తే మతతత్వ బిజెపికి ఓటు వేసినట్లేనని మైనార్టీలు సైతం భావిస్తున్నారని ఎంఎల్ఏ అన్నారు. **పార్టీలోకి చేరిన జైన్, చాంద్‌బాషా లు మాట్లాడుతూ..** ముస్లిం మైనా ర్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన దివంగత నేత వైయస్సార్ అడుగుజాడల్లో నడుస్తున్న ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. మతతత్వ పార్టీ అయిన బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి నుంచి వీడి.. వైసిపి పథకాల పట్ల ఆకర్షితులై వైసిపిలోకి చేరుతున్న వెల్లడించారు. పార్టీలోకి చేరిన వారిలో.. టిప్పు, ఆసిఫ్, అబ్దుల్, సమ్ము, ముబారక్, ఆయూబ్, ఖాజా, నవీన్ కుమార్, అమీర్, షాపన్, ఇంతియాజ్, మారుతి ప్రసాద్, శ్యాం కుమార్, నరేంద్ర, ఫాజిల్, కుళ్లాయప్ప,



గోవింద నాయక్, విజయ్ కుమార్, ఆజాం, ఆషీద్, చింటూ, చిన్నా, మురళి, హేమంత్, హఫీజ్, మణికంఠ, షాహిద్, అజాజ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్ల బేగ్, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, ఫుడ్ సేఫ్టీ అడ్వైజర్ కమిటీ మెంబర్ గుజ్జల లక్ష్మణ్ కుమార్, కార్పొరేటర్లు లక్ష్మీదేవి, ఇషాక్, నాయకులు అనిల్ కుమార్ గౌడ్, రామచంద్ర, ఆసిఫ్, విజయ్, వైసిపి మహిళలు సుజాత రెడ్డి, భారతి, సుభాషిని, భానుమతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది

### గుమ్మనూరు ఈశ్వర్



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** పామిడి పట్టణంలోని వీకే ఆదినారాయణరెడ్డి, నాయీబ్రాహ్మణ వీధి, చైతన్యకాలనీ, వెంగమనాయుడు కాలనీలలో శనివారం టీడీపీ, జనసేన శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంని నిర్వహించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..టీడీపీ హయాంలోనే డ్వాక్రా సంఘాలు స్థాపించి మహిళల స్వయం ఉపాధికి పునాదులు వేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. మహిళల అభ్యున్నతికి టీడీపీ ఎంతగానో దోహదపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థిని గెలిపిద్దాం..

### జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం అర్బన్ నియోజకవర్గం రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నాయుడు కొట్టాలలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ తో పాటు జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబిక లక్ష్మి నారాయణ లను అక్కడ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్టు ఆధ్వర్యంలో టిడిపి నుంచి వైసీపీలోకి చేరికలు



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం భూప సముద్రం గ్రామానికి చెందిన టిడిపి 20 కుటుంబాలు వైసీపీలోకి శనివారం మెట్టు గోవింద్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి రాయదుర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి కండువా వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరూ కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే తమ ధ్యేయంగా సైనికుల్లా నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేత్ర పల్లి కాంట్రాక్టర్స్, క్లాస్ వన్ ఆర్ కొత్తపల్లి, సత్తిరెడ్డి, నేత్రపల్లి కాంతారెడ్డి, బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అనిల్ కుమార్, గోనబావి సర్పంచ్ రాజేష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా పరిటాల సునీత నామినేషన్

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఇవాళ మంచి రోజు కావడంతో నామినేషన్ దాఖలు చేసినట్టు వివరించారు. ఈనెల 25న మరోసారి భారీ జన సందోహం నడుమ నామినేషన్లు వేయనున్నట్లు తెలిపారు. రాప్తాడులో ఈసారి భారీ మెజార్టీతో గెలుస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

## కూటమికి ఓటు వేస్తే మనం కోరి కరువు తెచ్చుకున్నట్లే

▸▸ మొదటి పేజీ తరువాయి

గడుపుతు న్నారన్నారు. అదేవి ధంగా మాయ మాట లు, బూటకపు హామీలు ఇచ్చే చంద్రబాబుకు ఓటేస్తే కరువును ఆహ్వానించినట్లేనన్నారు. ప్రజలు ప్రతిపక్షాలు చెప్పే తప్పుడు హామీ లను నమ్మి ఎవరు మోసపోవద్దని ఓట ర్లను కోరారు. ఈ సందర్భంగా రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మొదటి ఓటు వేయ బోతున్న యువకులు నా మొదటి ఓటు జగ నన్నకే అంటూ ప్రదర్శిం చిన ప్లకార్డులు ఆకట్టుకున్నాయి. ఈ ప్రచార కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్ భాషా, వైఎస్ ఆర్సిపి నాయకులు పరికి సాదిక్ భాషా, పిచ్చిలి శంకర్ స్థానిక వైఎస్ఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయడం కోసమే ఇక్కడికి వచ్చా!

▸▸ మొదటి పేజీ తరువాయి

కల్పించి తీరుతామని ప్రతి ఒక్కరూ తప్పకుండా మే 13 ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ సీనియర్ నాయకులు, కళ్యాణదుర్గం మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ,నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే కుమార్తెలు నైరుతిరెడ్డి, నిషిత రెడ్డి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గత వారం రోజుల నుండి మండలం లోని వివిధ గ్రామాల్లో ప్రచార కార్యక్రమం లో భాగంగా



శనివారం గుంతకల్లు మండలం నక్కనదొడ్డి తాండ, గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మా నాన్న వె ై వెంకటరామిరెడ్డిని మీ అందరి చల్లని దీవెనలతో ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజలను ఆకట్టుకుంటూ ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతున్నారు.

ఈ కార్యక్రమంలో వీరశైవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాటిల్ యుగంధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కురువ శివన్న, గ్రామ సర్పంచ్ గా పోటీ చేసిన అభ్యర్థి వెంకటేష్ నాయక్, ఎంపిటిసి సభ్యుడు ఆంజనేయులు, ఎంపిపి మాధవి, మండల కన్వీనర్ మోహన్, సింగిల్ విండో అధ్యక్షులు సుంకిరెడ్డి, సింగల్ విండో ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, పోలింగ్ బూత్ మండల కన్వీనర్ రాము, నక్కనదొడ్డి సుంకన్న, అర్జునప్ప, వెంకటేష్, జగన్నాథ్, కాసిం, నక్కనదొడ్డి తాండ గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్, రామాంజనేయ, రమేష్ నాయక్, గోపాల్ నాయక్, దుర్గా నాయ, లక్ష్మణ్ నాయక్, మల్లేష్ నాయక్, మరియు నక్కనదొడ్డి తాండ గ్రామ వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి షాక్

## ఎమ్మెల్యే అనంత సమక్షంలో పార్టీలోకి చేరిన మాజీ కౌన్సిలర్

### బీసీ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు చేరిక



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో తెలుగుదేశం పార్టీకి మరో షాక్ తగిలింది. స్థానిక 21వ డివిజన్ తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ అంకె వరలక్ష్మి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. శనివారం ఎమ్మెల్యే స్వగృహం వద్ద వైసీపీ బీసీ సెల్ రాయలసీమ కో ఆర్డినేటర్ బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ అంకె వరలక్ష్మి, వాల్మీకి నాయకులు అంకె తేజ, నాగరాజులతో పాటు 50 కుటుంబాలు ఎమ్మెల్యే అనంత సమక్షంలో వైసీపీలోకి చేరారు. వారందరికీ పార్టీ కండువాలు వేసి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షాన నిలుస్తూ.. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పేదల జీవితాలు బాగుపడాలంటే మరోసారి వైసీపీ అధికారంలోకి రావాలన్నారు. అనంత నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. నగరానికి ధీటుగా పంచాయతీలను అభివృద్ధి చేశామన్నారు. పార్టీలో అందరికీ సముచిన స్థానం ఉంటుందని భరోసా కల్పించారు. పార్టీలో చేరిన వారిలో బలిజ వెంకట్, వనజ, అఖిల్, అప్పి, సుధీర్, హర్షవర్ధన్, సిద్దు, సాయి, గణేష్, అనిల్ హరి, వినయ్, మీరా, వినోద్, చిట్టి, శ్రావణి, బేబీ, కుట్టి, ఎల్లమ్మ, సావిత్రి, లక్ష్మీదేవి, రాజయ్య, సావిత్రమ్మ, సావిత్రమ్మ, సౌమ్య, రజియా, ఆశబేగం, వెంకటలక్ష్మి, మనీ, కవిత, షబీనాబేగం, శకుంతల, షర్మిల, షకీలాబేగం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సాకే చంద్రలేఖ, లీలావతి, వక్ఫ్‌బోర్డ్ మెంబర్ కమర్‌తాజ్, వైసీపీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు నాయకులు సాకే కుల్లాయిస్వామి, నాయకులు చంద్రశేఖర్ (చిన్న), బాస్కర్‌బాబు, లక్ష్మినారాయణ, విష్ణు, హేమకిరణ్, హిదయతుల్లా, అచ్యుత్, బాలాజీ, మణి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వ్యయ పర్యవేక్షణ టీంల మధ్య సమన్వయం ఉండాలి


▸▸ మొదటి పేజీ తరువాయి


జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్), తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే మాట్లాడుతూ ఎన్నికల్లో ఏఈఓలు, వి.ఎస్.టీ, వి.వి.టీ, ఎస్.ఎస్.టీ, అకౌంటింగ్ టీమ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ కు కేటాయించిన పాత్రను మరియు బాధ్యతలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా నిర్వర్తించాలన్నారు.

**రిపోర్టులు పారదర్శకంగా అందించాలి : ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్**

ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్ మాట్లాడుతూ ఎంసీఎంసీ మరియు సోషల్ మీడియా రిపోర్టులు పారదర్శకంగా అందించాలన్నారు. గూగుల్, ఫేస్ బుక్, ట్విట్టర్, తదితర సోషల్ మీడియా రిపోర్టులను ఎప్పటికప్పుడు సిద్ధం చేయాలన్నారు. ఎన్నికల ఖర్చులు అభ్యర్థుల ఖాతాలలో నమోదు చేయాలన్నారు.

**ఎంసీఎంసీ టీంలు బాగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలి**

**- ఎన్నికల వ్యయ పరిశీలకులు రాందాస్ టి.కాలే**

ఎన్నికల వ్యయ పరిశీలకులు రాందాస్ టి.కాలే మాట్లాడుతూ జిల్లా కేంద్రంతోపాటు నియోజకవర్గస్థాయిలో ఎంసీఎంసీ టీంలు బాగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ ఉల్లంఘనలు జరిగినా చర్యలు చేపట్టాలన్నారు.

**వ్యయ పర్యవేక్షణపై సంపూర్ణమైన అవగాహన ఉండాలి**

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్**

జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి మాట్లాడుతూ వ్యయ పర్యవేక్షణపై సంపూర్ణమైన అవగాహన ఉండాలన్నారు. అసిస్టెంట్ ఎలక్షన్ అబ్జర్వర్లు మరియు అకౌంటింగ్ టీమ్లు, వి.ఎస్.టీ, వి.వి.టీ, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్.ఎస్.టీ టీమ్ లు జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంటు నియోజకవర్గంకు సంబంధించిన రిపోర్టులను ప్రతిరోజు సిద్ధం చేయాలన్నారు. ఖర్చు మొత్తం నమోదు చేయాలని, అకౌంటింగ్ టీం రోజువారి యాక్టివిటీల వివరాలను రిపోర్టులు అందించాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచనలకు అనుగుణంగా జిల్లాలో వ్యయ పర్యవేక్షణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఎంసీఎంసీ కేంద్రం నుంచి జాతీయ, రాష్ట్ర, స్థానిక చానల్స్ లను పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంసీఎంసీ అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని జెడ్పి సిఈఓకు సూచించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిసిఓ అరుణకుమారి, నోడల్ అధికారులు ఉమామహేశ్వరమ్మ, శ్రీనివాస నాయక్, నాగయ్య, భాస్కర్, పి.గురుస్వామిశెట్టి, ఎంసీఎంసీ మెంబర్ మనోహర్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఎలక్షన్ అబ్జర్వర్లు మరియు అకౌంటింగ్ టీమ్లు, వి.ఎస్.టీ, వి.వి.టీ, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్.ఎస్.టీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయడమే తోపుదుర్తి లక్ష్యం


▸▸ మొదటి పేజీ తరువాయి


రోడ్ షోలు, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదినం సందర్భంగా గాండ్లపర్తిలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జై చంద్రబాబు అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మరోవైపు ప్రచారంలో సునీత టీడీపీ హయాంలో తాము ఏం చేశామన్నది వివరించారు. అలాగే ఈ ఐదేళ్లల్లో గ్రామాల్లో ఎంత అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయో కూడా తెలియజేశారు. బండమీదపల్లి చెరువుకు నీరందించేందుకు ప్రత్యేక జీఓ తీసుకొని వచ్చామని.. 8కోట్లతో హంద్రీనీవా నుంచి నీరు తీసుకొచ్చిన విషయా న్ని గుర్తు చేశారు. ఒక్క ప్రధాన రోడ్డు తప్ప మిగిలిన అన్ని పనులు చేసినట్టు తెలిపారు. అది కూడా పనులు ప్రారంభించామని కానీ ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో చేయలేకపోయామన్నారు. 2019లో అధికారంలోకి వచ్చి ఉంటే కచ్చితంగా ప్రతి గ్రామానికి నీరు అందిం చేడమే కాకుండా రోడ్ల సమస్య లేకుండా చేసేవారమన్నారు. కానీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాయ మాటలు చెప్పి దొంగ ఓట్లతో అధికారం లోకి వచ్చి చేసిందేమి లేదన్నారు. తన సొంత ఆస్తులు పెంచుకోవ డం.. బీసీలు, ఎస్సీల పై దాడులు చేయించడం.. మళ్లీవారిపైనే కేసులు పెట్టించారన్నారు. మీరు చేసిన పనులకు బీసీలు, ఎస్సీ, ఎస్టీలు ఎంత ఆగ్రహంగా ఉన్నారో ఎన్నికల రోజు తెలుస్తుందన్నారు. కనగా నపల్లిలో కొందరు బోయలు, కురుబలు మా పార్టీలో చేరితే వారిని చెత్త అంటావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ చెత్తే రేపు బంగా రం అవుతుందన్నారు. రైతుల గురంచి ప్రకాష్ రెడ్డి ఏ రోజు ఆలోచించిన పాపాన పోలేదన్నారు. ఆయన ఒక రైతు అయితే రైతు గురించి ఆలోచిస్తాడని.. కానీ ఏ రోజు రైతు కష్టం ఆలోచించిన వ్యక్తి కాదన్నారు. తాము అధికారంలోకి రాగానే కచ్చితంగా పేరూరు డ్యాంకు నీరు తీసుకొచ్చి.. ప్రతి చెరువుకు నీరందిస్తామని సునీత హామీ ఇచ్చారు..

**తెలుగుదేశం పార్టీలోకి కొనసాగుతున్న వలసలు**

వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు ఎంత ఆపాలని చూసినా ఆ పార్టీ నాయకులు ఉండటం లేదని మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యానించారు. తాజాగా రాప్తాడు మండలం గాండ్లపర్తి గ్రామంలో సునీత ప్రచారం నిర్వహించిన సమయంలో వైసీపీకి చెందిన 15కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ సునీత కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రకాష్ రెడ్డి సోదరులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని.. ఎవరైనా సరే ధైర్యంగా పార్టీలోకి రావచ్చన్నారు. ప్రతి ఒక్కరికీ పరిటాల కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీలోకి చేరిన వారిలో డొక్కా కల్పన, గౌరవ ప్రసాద్, కోరే పోతలయ్య, డొక్కా శంకర్, గౌరవ రాజేష్, డొక్కా గోపాల్, డొక్కా సుధాకర్, అక్కమ్మ, అంజనమ్మ, కావేరి, కాంతమ్మ, మల్లేశ్వరి తదితరులు ఉన్నారు.

# చంద్రబాబుని కలిసిన అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్


▸▸ మొదటి పేజీ తరువాయి




కార్యకర్తల నడుమ దగ్గుపాటి ప్రసాద్, జిల్లా కోఆర్డినేటర్ కోవెలమూడి నాని లు కేక్ కట్ చేశారు. కార్యకర్తలు జై చంద్రబాబు అన్న నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ వచ్చే ఏడాది పుట్టినరోజును చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో జరుపుకుంటారని అన్నారు. ఆయన ఈ వయసులో కూడా మన రాష్ట్ర భవిష్యత్ కోసం పరితపిస్తున్నారని అన్నారు. ఆయన ముఖ్యమంత్రి కావడం రాష్ట్రానికి చాలా అవసరమని.. అందుకే ప్రజలు కూడా టీడీపీని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ వేడుకల్లో టిడిపి రాష్ట్ర నాయకులు కొండవీటి సుధాకర్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, దేవల్ల మురళి, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తయార్, మహిళా నాయకురాలు అయేషా పాల్గొన్నారు.

# పాఠశాలకు 25 ఫ్యాన్లు వితరణ చేసిన కెనరా బ్యాంక్ యాజమాన్యం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు 25గాలి ఫ్యాన్లు కెనరాబ్యాంక్ యాజమాన్యం శనివారం అందించింది.



పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం కెనరాబ్యాంక్ ఆధ్వర్యంలో కుందుర్పి కెనర బ్యాంక్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ జ్యోతిరామ్, అడిషనల్ మేనేజర్ మనోజ్ కుమార్ చేతుల మీదుగా 25 ఫ్యాన్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టప్ప విద్యాకమిటీ ఛైర్మన్ లక్ష్మణమూర్తి, సీనియర్ ఉపాధ్యాయులు బీసీ తిమ్మప్పలకు శనివారం పాఠశాలలో అందించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు వారి విలువలు సలహాలను తెలియజేశారు. ఈ కార్యక్రమలో బ్యాంక్ సిబ్బంది, వేణుగోపాల్ రెడ్డి, నర్సింహాలు, నాగరాజు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల మేనిఫెస్టో ప్రకటించాలి - ఏపీడబ్ల్యూజే సభ్యులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం కనేకల్ క్రాసింగ్ వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని కలిసి ఏపీయూ డబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ అయూఫ్, నియోజకవర్గ అధ్యక్షులు కమలాక్షుడు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. జర్నలిస్టులుకు జీతాలు లేక సరైన ఆరోగ్య ఇన్సూరెన్స్ లేక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. ఎన్నికల్లో జర్నలిస్టుల మేనిఫెస్టో ప్రకటించాలని కోరారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 74వ పుట్టినరోజు గుంతకల్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయినా గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు గుంతకల్లు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, ఎక్స్ కౌన్సిలర్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడావీధిలో టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు భారీ స్పందన

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** మేడా వీధి ఆర్యవైశ్యులు, ఆచారులు టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబును ఘనంగా స్వాగతించారు. ప్రతి ఇంటికి, బంగారు దుకాణాల వద్దకు ఆర్యవైశ్య ఓటర్లు, ఆచారులు ఆయనను భారీగా ఆహ్వానించారు. అనుకున్న సమయం కంటే ఎక్కువ సమయం మేడా వీధిలోనే ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు, ఆచారుల అభిమానం చూసి మరింత ఉత్సాహంగా దాదాపు 3గంటల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



## ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం.. వైయస్సార్సీపీ ప్రభుత్వం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుందని జె సి ఎస్ జిల్లా కన్వీనర్ వెన్నం శివరామిరెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని రాంనగర్ లో ఉన్న 38వ డివిజన్‌లో ఇంటింటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తో కలిసి నిర్వహించారు. ప్రజా ప్రభుత్వానికి మద్దతు తెలపాల్సిన అవసరం ఎంతో ఉందని కొనియాడారు. రాష్ట్రంలో ఎక్కడ లేని వధంగా అనంతపురంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేసిన ఘనత అనంత వెంకటరామిరెడ్డికి దక్కుతుందని తెలిపారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చి వారిని ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థానానికి చేర్చిన ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## జన హృదయాల్లో జగనన్నకు సుస్థిర స్థానం.

### రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణ

### ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వీరాంజనేయులు, శంకరనారాయణ



**శింగనమల మేజర్ న్యూస్** :అందరికీ మంచి చేసే జగనన్నకు ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం ఉందని శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు, అనంతపురం ఎంపీ అభ్యర్థి ఎం. శంకర్ నారాయణ అన్నారు. శింగనమల మండలం చిన్నమట్లగొంది, ఈస్ట్.నరసాపురం, సోదనపల్లి గ్రామాలలో "మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వైయస్సార్ ఎన్నిక ప్రచారాన్ని పార్టీ శ్రేణులు, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డిలతో కలసి వీరాంజనేయులు, శంకర్ నారాయణ చేపట్టారు. ఆయా గ్రామాల ప్రజలు, పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అడుగడుగునా ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న చేసిన మంచిని వివరించారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ.. సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి చరిత్రలో నిలిచిపోయేలా పాలన అందించారన్నారు. అటువంటి గొప్ప పాలనలో తాము కూడా భాగస్వామ్యం అయినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. వైఎస్ఆర్సిపి తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమన్నారు. టిడిపి ఐదేళ్ల పాలనలో పేదలకు సంక్షేమాన్ని దూరం చేసిందన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో విధ్వంస పాలన సాగించారన్నారు. కూటమి పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ మోసాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం గా చేస్తే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులమైన తమను "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం పార్లమెంట్ స్థానానికి రెండు నామినేషన్ల దాఖలు

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గం స్థానం కోసం శనివారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. అనంతపురం



కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పార్లమెంట్ స్థానానికి పోటీ చేసే అభ్యర్థుల నుంచి ఒక సెట్ చొప్పున నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల అధికారి, అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్ స్వీకరించారు. ముందుగా కడప జిల్లా బద్వేలుకు చెందిన ఓ.శ్రీనివాసరాజు భారతీయ పంచాయతీ పార్టీ తరఫున అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన వడ్ల కేశవయ్య ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు నామినేషన్స్ పార్లమెంటరీ వెరిఫికేషన్ కౌంటర్, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్ లో అన్ని అంశాలను కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ మంజుల కూలంకుషంగా వివరించారు. నామినేషన్ల ప్రక్రియ కోసం పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెన్నమ్మ ఘోష..



**తాడిపత్రి, మేజర్ న్యూస్** : పామిడి ఇంటి నదిగా పిలుచుకునే పెన్నానది ఇసకాసురుల దాష్టికానికి ఘోషిస్తోంది. అక్రమాలకు అలవాటుపడ్డ వైసిపి నేతల కబంధ హస్తాల్లో చిక్కి శలవమవుతుంది. టన్నులకు టన్నుల ఇసుక రోజు రోజుకు జిల్లా సరిహద్దులు తరలిస్తుండడంతో పెన్నా నది కళాహీనమ వుతుంది. ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. పామిడి పట్టణంతోపాటు పెన్నా నది పరివాహక ప్రాంతాల్లో కూడా నీటి ఎద్దడి నెలకొంటుంది. ఇంటి అవసరాల కోసం ఇసుకను తరలించేందుకు సామాన్యులకు ముప్పు తిప్పలు పెట్టె అధికారులు అధికార పార్టీ నేతల అక్రమ రవాణాకు మాత్రం కళ్లెం వేయలేక కాసుల మాటున తరిస్తున్నారన్న ఆరోపణలకు కొదవలేదు.

### అసలు విషయానికొస్తే..

ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా వైసీపీ నేతలు పామిడి పెన్నానది నుంచి ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నారు. స్వలాభమే పరమా వధిగా భావించిన ఆ నేతలు పామిడి ఇసుకను జిల్లా దాటిస్తు న్నారు. ఇసుకను తర లిస్తే భూగర్భ జలాలు అడుగంటిపోతాయన్న రైతన్నల గోడు ఆ ఇసుకాసురులు పట్టించుకోలేదు. పెన్నానదిలో టిప్పర్లు ఇరుక్కోకుండా ఎర్రమట్టిని తోలి దారిని ఏర్పాటు చేసుకున్నారు. మొదట్లో రైతులు తమ పొలాలకు దారి వేస్తున్నారేమోనని భ్రమపడ్డారు. తర్వాత ఇసుక రవాణాకు అని తెలిసి ఢీలా పడ్డారు. వైసీపీ నేతలు ఖరీదైన కార్లల్లో అధిక సంఖ్యలో వచ్చి వెల్లడంతో రైతన్నలు వారిని అడ్డుకోలేక మిన్నకుండిపోయారు. ఇలా రైతన్నలు అందరూ మథనపడుతూ పామిడి రైతులకు పెద్దవడుగూరు మండలం కొండూరు గ్రామ రైతులు అండగా నిలవడంతో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నారు. దీంతో మూడు టిప్పర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని గనులు భూగర్భశాఖాధికారులకు అప్పగించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను యథేశ్చగా హిటాచీతో టిప్పర్లకు లోడ్ చేసి కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు సోలార్ ప్రాజెక్టుకు, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిసింది. కొండూరు ప్రజలు తమ గ్రామానికి వేసిన తారురోడ్డుపై అధికలోడ్తో ఉన్న ఇసుక టిప్పర్లు తిరిగితే రోడ్డు దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నికల హడావిడిలో అధికారులు ఉండడంతో వైసీపీ నాయకులు ఇసుక అక్రమ రవాణాకు తెరలేపారు. ఈ ఏడాది వేసవిలో మండిపోతుంటే భూగర్భ జలాలు రోజు రోజుకు అడుగంటిపోవడంతో బోరుబావుల్లో నీరు లభ్యం కావడం లేదని రైతన్నలు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితిలో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణాకు పాల్పడడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఇంటి అవసరాలకు ఎవరైనా సామాన్యులు ఇసుకను తరలిస్తే అధికారులు వారికి ముప్పుతిప్పలు పెడుతున్నారు. వైసీపీ నాయకులు మాత్రం ఇష్టారాజ్యంగా ధనార్జనే ధ్యేయంగా ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటుంటే అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు మిన్నంటుతున్నాయి. ఈ విమర్శలకు ఈ అక్రమ రవాణా నిదర్శనంగా మారింది. సామాన్యులకు ఒక న్యాయం... సంపన్నులకు ఒక న్యాయమా.. అని ఉత్పన్నమవుతున్న ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలి.

## టిడిపిలో చేరిన మాజీ మున్సిపల్ చైర్మన్



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్** : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అనంతపురం మాజీ మున్సిపల్ చైర్మన్ నూరు మొహమ్మద్ శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## వైసీపీ నుంచి వంద కుటుంబాలు టిడిపిలో చేరిక

### పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన బండారు శ్రావణి శ్రీ



**శింగనమల మేజర్ న్యూస్** : మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో శనివారం తెలుగుదేశం, జనసేన ,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణ శ్రీ ఆధ్వర్యంలో వైసిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి కల్లుమడి వైసీపీ నాయకుడు ఓబి రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున 100 కుటుంబాలు చేరాయి. బండారు శ్రావణి శ్రీ కండువాలేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది .ఈ సందర్భంగా బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి సముచిత న్యాయం కల్పిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు లాయర్ ఈశ్వర్ రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ,మండల పార్టీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ ,ఎక్స్ జెడ్పిటిసి శాలిని, మాజీ ఎంపీపీ లక్ష్మీ దేవమ్మ ,రాఘవరెడ్డి , మాజీ మండల పార్టీ కన్వీనర్ చిదంబరి దొర, ,తదితరులు కల్లుమడి చిట్టి నాయుడు , తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టిడిపిలోకి 35 కుటుంబాలు చేరిక

**తాడిపత్రి మేజర్ న్యూస్** : యాడికి మండల పరిధిలోని రాయలచెరువు గ్రామం నుండి 15 కుటుంబాలు, దెయ్యాల మడుగు గ్రామం నుండి 20 మొత్తం 35 కుటుంబాలు వైసీపీని వీడి



శనివారం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. జేసీ అస్మిత్ రెడ్డి తన నివాసంలో కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి సాగర్వంగా పార్టీలు ఆహ్వానించారు. పార్టీలో చేరిన అనంతరం కార్యకర్తలు మాట్లాడుతూ జేసీ అస్మిత్ రెడ్డి గెలుపు కోసం తమ సాయ శక్తుల మేరకు కృషి చేస్తామని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి తెలుగుదేశం పార్టీని అధిక మెజారిటీతో గెలిపిస్తామని ధీ మా వ్యక్తం చేశారు.

### 14వ వార్డువైసీపీ కౌన్సిలర్ రంగనాథ్ టిడిపిలో చేరిక

పట్టణంలోని 14 వార్డుకు చెందిన కౌన్సిలర్ రంగనాథ్ వైసీపీని వీడి శనివారం మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈయనగత మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ పార్టీ తరఫున 14వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందారు.పట్టణ అభివృద్ధి కోసం జెసి అస్మిత్ రెడ్డి గెలుపు కోసం టిడిపిలో చేరినట్లు ఆయన తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కుటుంబం అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా మాజీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**కనేకల్లు, మేజర్ న్యూస్** : కనేకల్ మండలం కనేకల్ క్రాస్ తెదేపా నాయకుడు ఆనందరాజులు ఇంటి దగ్గర శనివారం ఘనంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల నడుమ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తెలిపారు. భారీ కేక్ కట్ చేసి విద్యార్థులకు మహిళలకు చంద్రబాబు నాయుడు ఇచ్చారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు వేల సంఖ్యలో జనాలు గుమి గూడారు.

# కూడేరులో కూటమి జెండా ఎగురవేస్తాం..

## - పయ్యావుల కేశవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..
## - బిజెపి ఉరవకొండ ఇన్చార్జి కొనకొండ్ల రాజేష్



కూడేరు, మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం లోని కూడేరు మండలంలో అత్యధిక మెజార్టీతో కూటమి జెండా ఎగురవేయాలని భారతీయ జనతా పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జి కొనకొండ్ల రాజేష్ పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థి పయ్యావుల కేశవ్ శనివారం ఎన్నికల ప్రచారాన్ని మండల పరిధిలోని ముద్దలాపురం, కడదరగుంట, కరుట్లపల్లి, తిమ్మాపురం, పి నారాయణపురం, ఎం ఎం హళ్లి గ్రామాల్లో పెద్ద ఎత్తున నిర్వహించారు. దేశంలో ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేపడతారన్నారు. ప్రజా ప్రభుత్వ స్థాపనకు ప్రజలు సహకరించాలని పయ్యావుల కేశవ్ గెలుపుకు బాటలు వెయ్యాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ చౌదరి, మాజీ జెడ్పిటిసి, రామచంద్ర, మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య, మండల మాజీ అధ్యక్షులు చోళ సముద్రం మురళి, మండల ప్రధాన కార్యదర్శి జి శివయ్య, తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేసీ అస్మిత్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం



తాడిపత్రి మేజర్ న్యూస్: జేసీ అస్మిత్ రెడ్డి గెలుపు కోసం కౌన్సిలర్ జింక లక్ష్మీదేవి తాడిపత్రి పట్టణంలోని 36 వ వార్డు లోని గాజుల కిష్టప్ప వీధి, బుగ్గయ్య కాంపౌండ్ ప్రాంతాలలో శనివారం కార్యకర్తలతో కలిసి పర్యటించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# 30 మంది వాలంటీర్లు రాజీనామా



గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండలంలోని కురుమామిడి గ్రామ సచివాలయం పరిధిలోని 30 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేసినట్లు తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామా నాయక్ కు రాజీనామా పత్రాలను అందజేశారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మద్దతుగా ప్రచార కార్యక్రమాలు పాల్గొనేందుకు వాలంటీర్ పోస్ట్ అడ్డుగా ఉండటంలో స్వచ్ఛందంగా రాజీనామా చేసి ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

# వడదెబ్బపై అవగాహన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :యల్లనూరు మండలం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గడ్డం వారి పల్లి లో వడదెబ్బ పై అవగాహన సదస్సును హెల్త్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ఎవరు అనవసరంగా బయట తిరగవద్దని సూచించారు. బయట తిరిగేటప్పుడు కచ్చితంగా టవాలు, లేదా టోపీ ధరించాలని చూసించారు. వడదెబ్బ లక్షణాలు ....తలనొప్పి , కళ్ళు తిరగడం, నీరసం , వాంతులు కావడం డీహైడ్రేషన్ కావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి ఇవి వచ్చినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ రాము , ఎం ఎల్ హెచ్ పి గాయత్రి, ఏఎన్ఎం మ్యారీ, ఆశా లక్ష్మీదేవి , అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి.ఎస్.పి అభ్యర్థిగా ఇందివర్ నామినేషన్ దాఖలు

మడకశిర మేజర్ న్యూస్ : ఎన్నికల నియమావళి ఆధా రంగా అభ్యర్థుల నామినేషన్ దాఖలులో భాగంగా మూడ వ రోజు ఆర్ ఓ కార్యాల యంలో ఒకరు నామినేషన్ దాఖలు చేసారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌరీ శంకర్ అదికారంగా



పత్రికాముఖంగా పేర్కొన్నారు. ఇందులో బాగం గానే నియోజక వర్గ బహుజ న సమాజ్వాద్ పార్టీ తరపు న అభ్యర్థి ఇన్దివర్ శనివారం నామినేషన్ దాఖలు చేసుకు న్నారు.

# జగన్ ను సాగనంపడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధం

## - ప్రచార కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట



గాండ్లపెంట, మేజర్ న్యూస్ : జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు నిండా మునిగిపో యారని జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగ నంప డానికి ప్రజలం తా సిద్ధమైనట్లు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం గాండ్లపెంట మండలంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ కొనసాగించారు. మండలంలోని పోతలవాండ్లపల్లి, పాయకట్టు, గాజుల వారిపల్లి, గాజులవా రిపల్లి తండా, చామల గొంది, గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేపట్టార. ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ..టిడిపి పార్టీ అధికారం చేపట్టిన తర్వాత చేపట్టబోయే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి స్థాయిలో వివరించా రు. కందికుంట ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభిస్తున్నది. అనంతరం చామాల గొంది లో ఏర్పాటుచే సిన మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని గ్రహించిన ప్రజలు ఎన్నికల ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు పలుకుతు న్నారన్నారు. గత ఎన్నిక ల్లో వైసీపీకి నమ్మి ఓటు వేసిన ప్రజలు నట్టింట మునిగిపోయారన్నార. వైసిపి కార్యకర్తలు , ప్రజలను నమ్మే పరిస్థి తిలో జగన్ లేదని, సొంత పార్టీ కార్యకర్తలే జగన్ పై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోవడం ఖాయం అన్నారు. మండల కన్వీనర్ సీఎం కొండయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అప్పిరెడ్డి వెంకట రమణారెడ్డి ,బిజెపి కేశవరెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, జనసేన పి సత్యవతి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శివరాం ప్రతాప్, మాజీ ఎంపీపీ గంగరాజు, వెలిచలమల మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, వేణు యాదవ్, సర్పంచులు సుధా కర్, శివప్ప నాయుడు,సి ద్ధార్థ రెడ్డి,మాజీ సర్పంచ్ వెంకటేష్, రెక్కమాను లోకేష్, బిజెపి వెంకటేష్, వేమ య్య అక్రమ్ భాష, దొనకొండ ఆనంద్ , రంగస్వామి రెడ్డి , రంగధామిరెడ్డి, నరసిం హులు( చిన్నోడు), ఆంజనేయులు, బావ ,తెలుగు యువత రమేష్ బాబు, ఐటీడీపీ పవన్, బోర్ వెల్స్ రవి, పాయకట్టు శీన, యూనస్ ,బాబ్జాన్, తెదేపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే సేవా భావం అలవర్చుకోవాలి..



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : విద్యార్థులు విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలని సత్యసాయి భక్తురాలు సుందరవల్లి పిలుపునిచ్చారు. ఆమె శనివారం పుట్టపర్తి ప్రశాంతి గ్రామం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. అదే పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయు డు దేవాంగం జగదీశ్వర్ తన తండ్రి చిదంబరప్ప జ్ఞాపకార్థం ఆ పాఠశాలలోని విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ముఖ్య అతిథి గా సత్య సాయి భక్తురాలు సుందరవల్లి చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడుకున్న విద్యను అభ్యసించాల న్నారు. అదేవిధంగా చిన్ననాటి నుండే సేవా తత్పరత భావాన్ని అలవర్చుకో వాలన్నారు. సత్య సాయి బాబా ఆశయ సాధనలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఫరీదా, నరేష్, పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

## - కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలను శనివారం కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ స్వగృహంలో ఘనంగా నిర్వహిం చారు. సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, రాష్ట్ర ప్రజలు చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉండాలని కోరుకుంటున్నారని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమం త్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి విజయం డంకా మోగిం చడం ఖాయమని, ఎ ప్పుడు టిడిపికి ఓటు వేద్దామా ప్రజలందరూ ఎదురుచూస్తు న్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు మరింత ఆరోగ్యవం తులుగా ఉండాలని, ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు..

## -క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి - బ్లూ మూన్ ఇంటర్నేషనల్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో విద్యా సంస్థల అధినేత శివశంకర్

**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత మంచి శివశంకర్ సూచిం చారు. శనివారం కదిరి పట్టణ సమీపంలోని గంగమ్మ మోరి వద్ద నున్న బ్లూ మూన్ ఇంటర్నేషనల్ పాఠశా లలో పాఠశాల వార్షికో త్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులతో పాటు తల్లి దండ్రులు హాజర య్యారు. ముందుగా విద్యాసంస్థల చైర్మన్, సెక్రెటరీ శ్రీదేవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో విద్యాసంస్థల అధినేత మంచి శివశం కర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యను అభ్య సించి ఉన్నత స్థానా లకు చేరుకోవాలని ఆకాంక్షించారు. చక్కగా చదువుకొని బ్లూ మూన్ విద్యా సంస్థకు , తల్లిదండ్రు లకు మంచి పేరు తీసుకురావాలన్నారు. తమ పాఠశాలలో చదు వుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సురేందర్ రెడ్డి, ఇంచార్జ్ మాధవరెడ్డి, జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లు మనోహర్ రెడ్డి, వెంకట రెడ్డి, పాఠశాల ఉపా ధ్యాయులు, విద్యా ర్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



### ఆటపాటలతో అలరించిన చిన్నారులు

బ్లూ మూన్ ఇంట ర్నేషనల్ పాఠశాలలో వార్షికోత్సవం సందర్భంగా విద్యా ర్థులు ఆటపా టలతో అలరించారు. విద్యా ర్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్ర మాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వేసిన డాన్సులకు కేరింతలు కొడుతూ ఉత్సాహంగా ఉత్సాహంగా గడి పారు. తమ పిల్లలు స్టేజ్ పైన డాన్సులు వేస్తున్నడంతో వారి తల్లిదండ్రులు ఆనం దంతో ఉప్పొంగిపోయారు.

# ధర్మవరంలో వైసీపీకి భారీ షాక్

**-ఎమ్మెల్యే కేతిరెడ్డి ముఖ్య అనుచరుడు చందా రాఘవ గుడ్ బై**

**-చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిక**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ముఖ్య అనుచరుడు చేనేత రంగానికి చెందిన ప్రముఖుడు చందా రాఘవ ఆ పార్టీకి గుడ్ బై చెప్పి చంద్రబాబు సముద్రంల ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చంద్రబాబు నాయుడు శుక్రవారం రాయదుర్గం నియోజకవర్గం కనేకలులో నిర్వహించిన ప్రజాగలం కార్యక్రమంలో భాగంగా భారీ ఎత్తున అనుచరులతో అక్కడికి వెళ్లి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో చంద్రబాబు తో టిడిపి కండువా కప్పించుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధితో ఇటీవల అభిప్రాయ భేదాలు రావడంతో పార్టీ మారడానికి ప్రధాన కారణం అని పట్టణవాసులు పేర్కొంటున్నారు. ధర్మ నియోజకవర్గంలో ఇప్పటికే వైసీపీ రాష్ట్ర నాయకులు అందులోనూ మరికొందరుప్రధాన నాయకులు సైతం ఆ పార్టీని వీడి టిడిపి బిజెపి చేరిపోయారు. ముదిగుబ్బకు చెందిన ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తో పాటు మరో ఎంపిటీసీ మరికొందరు నాయకులు వైసిపి కి గుడ్ బై చెప్పి బిజెపి అభ్యర్థి సత్తి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ధర్మవరంలోని చేనేత వర్గానికి చెందిన ప్రముఖ వ్యాపారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గిర్రాజ్ నగేష్ కూడా ఆ పార్టీకి గుడ్ బై చెప్పి బిజెపిలో చేరారు. ధర్మవరం పట్టణం 27వ వార్డు వైసీపీ కౌన్సిలర్ ఓబులమ్మ ఆమె భర్త డోలా రాజారెడ్డి ఆ పార్టీతో ఇమడలేక బిజెపి గూటికి చేరారు. ఇంకా పలువురు ప్రముఖ నాయకులు సైతం వైసీపీ గుడ్ బై చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. సంద రాఘవ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో ఆ పార్టీకి మరింత బలం చేకూర్చినట్లఇంది. ధర్మవరం నియోజవర్గంలో బిజెపి తరఫున పోటీ చేస్తున్న వెనుకబడి వర్గానికి చెందిన, బిజెపి జాతీయ కార్యదర్శి, ప్రధానీ నరేంద్ర మోడీ కి అత్యంత సన్నిహితుడైన సత్తి కమార్ యాదవ్ కమలం గుర్తుకు, హిందూపురం పార్లమెంటుకు టిడిపి తరఫున పోటీ చేస్తున్న బీకే పార్థసారథి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించే వరకు ప్రజలను చైతన్యవంతులు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్టు రాఘవ పేర్కొన్నారు.

# చంద్రన్నను గెలిపిద్దాం.. అభివృద్ధిని సాధిద్దాం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలోని కొత్త కొట్టాలలో శనివారం తేదేపా, జనసేన, బిజేపీ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్ళి తేదేపా సూపర్ 6 గురించి, తేదేపా పథకాల గురించి క్లుప్తంగ ఓటర్లకు వివరించి ఓటర్లతో చంద్రన్న గెలిపిద్దాం అభివృద్ధిని సాధిద్దాం అంటూ తెలియజేశారు. తెదేపా హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నీరుగంటి చంద్ర ప్రజలు చెప్పిన సమస్యలు విని, ఆ సమస్యలను డైరీలో వ్రాసుకున్నారు. ఇంటి సమస్యలు, నీటి సమస్య, డ్రయినేజి సమస్య అంటు పలు సమస్యలు వివరించారు. ఓటర్లు ఈ 2024 ఎన్నికలలో తేదేపా గెలుస్థుందని, జగనాసురిడి జగన్నాటకాలు అంతం ఔబోతున్నాయని, హిందుపురం పార్లమెంటు తేదేపా, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి బికే పార్థసారథి ,పెనుకొండ నియొజకవర్గ తేదేపా, జనసేన, బిజేపి పార్థీల ఉమ్మడి అభ్యర్థిని సవిత కు ఓటేసి, మన భవిషత్తుకు నాంది పలకాలన్నారు. ఈ ప్రచారంలో రామాంజినేయులు, మాజి ఎంపిటీసి కిష్టప్ప, శివశంకర యాదవ్, బోర్ గోపాల్, నాగరాజ్ యాదవ్, బూత్ కన్వీనర్ బాబు, రంగన గోఫాల్, పూజారీ మురళి, మోహన, కోతుల ప్రసాదు, మద్దిలేతి, మహేంద్ర, రమేష్, అనిల్, జనసేన కన్వీనర్ జబీవుల్లా, జనసేన యుత్ లీడర్ నాగరాజు, వీర మహిళ శిరిషా, మహిళా నాయకురాలు సువర్ణమ్మ, రత్నమ్మ తదితరులు పాల్గోన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

**- విచారణ చేపట్టిన హిందూపురం జిఆర్పి రైల్వే పోలీస్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని డిఎల్ఆర్ కాలనీకి దగ్గరగా 55-60 సంవత్సరాలు వయసుగల వి. రామాంజనేయులు అనే వ్యక్తి సూసైడ్ లెటర్ రాసి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకు న్నాడని హిందూపురం జిఆర్పి రైల్వే పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే పోలీసులు మాట్లాడుతూ సూసైడ్ లెటర్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, సరియైన చిరునామా లేదని తెలిపారు. ధర్మవరం మండల పరిధిలోని బసంపల్లి రైల్వే ట్రాక్ పై రైలు కిందపడి తీవ్రమైన మానసిక ఒత్తిడికి కారణము అని సూసైడ్ నోట్ రాయడం జరిగిందని తెలిపారు. మృతి చెందిన వ్యక్తి ఎరుపు రంగు కలిగి సాధారణ శరీరం తెల్లటి వెంట్రుకలు పింకు కాఫీ కలర్ ఎల్లో రంగు పూల డిజైన్ లుంగి ఆకుపచ్చ రంగు నలుపు గీతల ఫుల్ డ్రాయర్ రోజు కలర్ ఫుల్ షర్టు ధరించి ఉన్నాడని తెలిపారు. ఇతని వద్ద పేరు తప్ప అడ్రస్ తెలియదని తెలిపారు. మృతి చెందిన వ్యక్తి ధర్మవరం టౌను లేదా చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వ్యక్తిగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి ఆచూకీ తెలిసినవారు సెల్ నెంబర్ 9441238182 గాని 9440627641 కు గాని సమాచారాన్ని అందించాలని తెలిపారు. తదుపరి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

**-అవగాహన కల్పించుటలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు - ఫైర్ ఆఫీసర్ రాజు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రమాదాల నివారణలో అవగాహన తప్పనిసరి అని, ఆ అవగాహన వల్ల ప్రాణ నష్టము, ఆస్తి నష్టము ఉండదని, అగ్నిమాపక వారోత్సవాల్లో గత వారం రోజుల నుంచి ప్రజలందరికీ ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించడం జరిగిందని, ఇందుకు సహకరించిన వారందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలు ను ఫైర్ ఆఫీసర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా అగ్నిమాపక వారోత్సవాల్లో సందర్భంగా శనివారం చివరి ఏడవరోజు పట్టణంలోని ఎర్రగుంటలో గల జి టి ఆర్ హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ నందు పనిచేస్తున్న సిబ్బందికి యాజమాన్యానికి, అగ్ని ప్రమాదాల గూర్చి, వాటిలోని రకాల గూర్చి, తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి మాక్ డ్రిల్ ద్వారా చూపించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వ్యాపారస్తులు, ఇతర వాణిజ్య సంస్థలు విద్యుత్ వినియోగంలో తగిన జాగ్రత్తలను తీసుకుంటూ, రాత్రిపూట దుకాణంలో ఉండే విద్యుత్తును ఆఫ్ చేసి తాళాలు వేసుకొని వెళ్లాలని ప్రతి ఒక్కరూ అగ్నిమాపక పరికరాలను తప్పనిసరిగా ఉంచుకోవాలని, తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.పీ గ్యాస్ యాజమాన్యం, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



## వాహన తనిఖీల్లో నగదు స్వాధీనం -సిఐ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల నిబంధనల మేరకు పట్టణంలోని పరిచోట్ల వాహన తనిఖీలను వన్టౌన్ పోలీసులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వన్టౌన్ సిఐ తో పాటు డిఎస్పి శ్రీనివాస్, కానిస్టేబుల్ ఓబుల నరసింహులు, వన్నూరప్ప కలిసి ఎర్రగుంట వై జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ధర్మవరం మండలం ఓబుల నాయన పల్లి గ్రామానికి చెందిన అమర ఆదిశేషయ్య వద్ద నగదుకు సంబంధించినటువంటి ఎటువంటి బిల్స్ లేనందున రూ.96,910లను సాధారణ ఎన్నికల నియమావళి ను పురస్కరించుకొని డబ్బును సీజ్ చేసి, స్వాధీనం చేసుకోవడం జరిగిందని వన్టౌన్ సిఐ తెలిపారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ఎవరైనా ఓటర్లకు డబ్బులు కానీ, మద్యం కానీ, ఏదైనా వస్తువుల రూపంలో గానీ పంపిణీ చేయు వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటువంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీసులకు సెల్ నెంబర్ 9440796831 కు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి పేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## మూడో రోజు ఒకే ఒక్క నామినేషన్ దాఖలు

**-ఇండిపెండెంట్ అభ్యర్థిగా దాసరి కవిత నామినేషన్**



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరం అసెంబ్లీకి మూడవరోజు శనివారం కూడా ఒకే ఒక్క నామినేషన్ దాకలైంది. బత్తలపల్లి మండలం డి చెర్లోపల్లి కి చెందిన దాసరి కవిత ఇండిపెండెంట్గా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డికి అందజేశారు. దీంతో ఇప్పటివరకు మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. ఈనెల 25వ తేదీతో నామినేషన్ల గడువు ముగియ నుండగా 21వ తేదీ ఆదివారం కావడంతో కేవలం నాలుగు రోజులు మాత్రమే నామినేషన్లకు గడువు ఉంది.

## మహిళా సాధికారత కోసమే సూపర్ సిక్స్...

**- టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్**



**రామగిరి మేజర్ న్యూస్:** మహిళా సాధికార కోసమే సూపర్ సిక్స్ పథకాలు తీసుకువస్తున్నట్లు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం నవ్యాంధ్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు మండలంలోని తెదేపా కార్యాలయంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి రామగిరి మండలం తెలుగుదేశం పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం చంద్రబాబు నిరంతరం తపిస్తుంటారని కావున టిడిపి విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు , ఆనంద్ ,రైతు సంఘం అధ్యక్షుడు హక్కులప్ప, ముత్యాలు, గంగిరెడ్డి ,విజయ్ కుమార్ నాయక్, కమతం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నేత రహంతుల్లా మృతి..పార్టీకి తీరని లోటు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సింగిల్ విండో మాజీ డైరెక్టర్, మాజీ మండల కో ఆప్షన్ నెంబర్, టిడిపి మైనార్టీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అజంతుల్లా తండ్రి రహంతుల్లా శనివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో అనారోగ్యానికి గురై చికిత్సలు పొందుతూ తన నివాసంలోనే మృతి చెందారు. రహంతుల్లా మృతికి మండల తెలుగుదేశం పార్టీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. టిడిపికి తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా రహంతుల్లా అందరికీ సుపరిచితుడు కావడంతో ఒకసారిగా పట్టణంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

## సవితమ్మ సమక్షంలో 25 కుటుంబాలు చేరిక



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం కలిపి పంచాయతీ ఎస్సీ కాలనీ నుండి టీడీపీ యువ నాయకులు అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో 25కుటుంబాలు వైసీపీ పార్టీ వీడి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారందరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సవితమ్మ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జి శ్రీనివాసులు, ఎం అశోక్, వై రాము, వి హరికృష్ణ, వి నాగరాజు, కే నవీన్, డి వెంకటేష్, వై నాగేంద్ర, కే సుబ్బరాయుడు, లహరి, పి శంకరప్ప, సివి వెంకటేశులు, డి బాబు, పి అనిల్ కుమార్, వి చంద్రశేఖర్, కే నాగరాజు, వై నరసింహప్ప, ఎన్ మల్లప్ప, జె రామాంజినప్ప తదితరులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు.

## బత్రేపల్లి శ్రీచౌడేశ్వరి గుడికి రూ.లక్ష విరాళం



కదిరి, మేజర్ న్యూస్ : తలుపుల మండలం లోని బత్రే పల్లి నందు వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి దేవాలయం పునః నిర్మాణం కోసం గ్రామస్తులు వైసి పి రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ ను గతంలో కోరగా అందు కు స్పందించిన ఆయ న విరాళం ప్రకటించిన రూ.2 లక్షలు విరాళం ప్రకటించారు. అందు లో 1లక్ష రూపాయలు నగదు బత్తల ఆది నారాయణ చేతుల మీదుగా అందించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి దేవి ఆల యానికి స్పందించిన హరి ప్రసాద్ కు కృతజ్ఞతలు చెప్పారు . అమ్మ వారి కృప కటా క్షాలు ఆ కుటుంబం పై ఎల్ల వేళలా ఉండాలని కమిటీ సభ్యులు ఆకాం క్షించారు . ఈ కార్య క్రమంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి కమిటీ, కృష్ణ, రత్న మయ్య,చిన్న చౌడప్ప, సురేష్,నరేష్,కర్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొండకమర్ల గ్రామం లోని టిడిపి కార్యా లయం నందు చంద్రబా బు జన్మదినం పురస్క రించుకొని పార్లమెంట్ రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహ్మద్ నాయ కులు 10 కిలోల కేకును కట్ చేసి కార్యక ర్తలకు, నాయకులకు పంచిపెట్టారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అయిందని, ముఖ్య మంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపడ తారని వారు జోస్యం చెప్పారు. చంద్రబాబు తోని రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ఎంపీ జాకీర్, రామాంజ నేయులు, మాజీ సర్పంచ్ షఫీ, శంకరప్ప పలువురు నాయ కులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

## మాజీ మంత్రి పల్లె సమక్షంలో టిడిపిలోకి చేరిక



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని పాశం వారిపల్లి గ్రామానికి చెందిన డిసి శ్రీనివాసులు, రామాం జనేయులు, వెంకటేశ్వర్లు, ఎం. శ్రీనివా సులు ఆయన మిత్ర బృందం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి పల్లె టిడిపి కండు వాలతో కప్పి ఆహ్వానం పలికారు. వచ్చే ఎన్నికల్లో పల్లె సింధూర రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లెను సన్మానించారు.

## ఘనంగా టిడిపి అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలు

కదిరి, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు 74 వ జన్మదిన వేడు కలను కదిరి టిడిపి అన్ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేర కు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, కే. ఎస్ బాహావుద్దీన్ ఆధ్వర్యంలో వాల్మీకి విద్యాసంస్థల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. సంద ర్భంగా నే నాయకులు కేక్ కట్ చేసి కార్య కర్తలకు ,నాయకులకు పంచిపెట్టారు. చేశారు. అనంతరం నాయకు లు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించి విజయం సాధిస్తుం దని, ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపడతారని ఆశాభా వం వ్యక్తం చేశారు. అలాగే కదిరి ఎమ్మె ల్యేగా కందికుంట వెంకటప్రసాద్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయ మని వార న్నారు. కార్య క్రమంలో కౌన్సిలర్లు నాయకులు కిష్టప్ప, ఎంఎన్ ఫయాజ్ అలీ ఖాన్, మహబూ బ్బాషా, ఆల్ఫా ము స్తఫా, జన సేన నాయ కులు చిన్న పరెడ్డి, బద్రీనాథ్, కార్పెంటర్ అసోసియేషన్ అధ్య క్షులు హిదాయత్, మహబూబ్ పిరా (పిట్టు), హైదర్, ఇమామ్, ఆయుబ్, అలీ భాయ్, శ్రీనాథ్ రెడ్డి, నాగరాజు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సంక్షేమ సారథి మద్దతు తెలపండి..

**– మండలంలో ఘనమైన మెజార్టీ సాధిద్దాం– వైసిపి కదిరి నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ పూల శ్రీనివాస రెడ్డి**



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని తూపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శని వారం కటకం వారిపల్లి, దళితవాడ, తూపల్లి, వంకపల్లి, పోరెడ్డివా రిపల్లి, కమతంపల్లి పంచాయతీ పరిధి లోని మద్దివారిగొంది, దాసరివాండ్లపల్లి, కోటపల్లి, కమతంపల్లి, దళితవాడ గ్రామా లలో వైసిపి కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ పూల శ్రీనివాసులు రెడ్డి ప్రచారం నిర్వ హించా రు. పంచాయతీ నందు ఎన్నికల ప్రచా రంలో కదిరి నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు. పూల శ్రీనివాస రెడ్డి మాట్లా డుతూ పార్టీ నాయ కులు, కార్యకర్తలు కష్టం చూస్తుంటే మండలంలో అత్యధిక మెజారిటీ ఖాయం అని,గత ఐదు సంవ త్సరాలలో జగన్ మోహన్ రెడ్డి ప్రభు త్వం ప్రజలకు సంక్షేమ పథకాలను గడపగ డపకు చేరువ చేసినం దుకు ప్రజల ఆదరాభిమానాలు ఈ స్థాయిలో ఉన్నాయని తెలిపారు. ఏ గ్రామా నికి వెళ్లిన ప్రజల బ్రహ్మరథం పడుతు న్నారని, రాబోవు ఎన్నికలలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బి. యస్ మక్బుల్ ని, ఎంపిగా బోయ శాంత మ్మ ని అత్యధిక మెజా రిటీతో గెలిపించాల న్నారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ గజ్జల రవీంద్ర రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, జేసిఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, వైఎస్ ఆర్సిపి అధికార ప్రతినిధి హరి ప్రసాద్ రెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎస్.జె బావుద్దీన్, కృష్ణారెడ్డి మండల ఆర్బికే చైర్మన్ వై.వి శంకర్ నాయు డు, అత్తర్ ఆసిఫ్, రవిచంద్ర రెడ్డి, మైనోద్దీన్, ముజాహిద్ భాష, ఇలియజ్, యూనస్, జీవన్ రెడ్డి, ఓబులరెడ్డి, ఆజాద్, నటరాజ్, అబ్దుల్ మజీద్, మహబూబ్ బాషా, స్థానిక ప్రజాప్రతినిధుల, వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలంటే టీడీపీకి ఓటు వేయండి

**– మీ బిడ్డ పల్లె సింధూరను ఆశీర్వదించి అసెంబ్లీకి తొలి మహిళా ఎమ్మెల్యేగా పంపించే బాధ్యత మీదే!**

**– చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి**



నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గ వర్గం అభివృద్ధి చెందా లంటే టీడీపీ అధికారం లోకి రావాలని టీడీపీ యువ నేత పల్లె క్రిష్ణ కిషోర్ రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని అరవవాండ్ల పల్లి తాండ ,బాసంవారిపల్లి, పేమనకుంటపల్లి, తాండతో పాటు బిసి కాలనీ ఇంటింటా ప్రచా రం చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. పల్లె కృష్ణ కిషోర్ రెడ్డికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభి మానులు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా టీడీపీ అధినేత చంద్ర బాబు జన్మదినం సంద ర్భంగా టీడీపీ అభిమా నులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కేక్ ను కట్ చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలో తెదేపా విజయం త థ్యం అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నియోజకవర్గ మొట్ట మొదటి మహిళా ఎమ్మెల్యే గా పల్లె సింధూర రెడ్డినీ అసెంబ్లీకి పంపించే బాధ్యత మీరే తీసుకోవాలని కోరారు. ఈ ఇంటి ఆడబిడ్డ గా పల్లె సింధూరను ఆశీర్వదిం చాలని కోరారు . పల్లె సిందూర ఎమ్మెల్యే అయితేనే ఈ ప్రాంతానికి ప్రధాన సమస్య లైన సాగునీరు, తాగునీరు, పరిశ్రమలు తీసుకొస్తారని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో వైసిపి పాలనలో ప్రజ లకు జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రజలకు మంచి పాలన కావాలంటే టీడీపీ అభ్యర్థులు హిందూపురం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పార్థ సారథి, పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర సైకిల్ గుర్తుకు ఓటే యాలని అభ్యర్థించారు. ఎవరు ఎన్ని చెప్పినా టీడీపీ విజయం ఖాయం అన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా బీజేపీ జన సేన పార్టీ ఉమ్మడి అభ్యర్థు లను గెలిపించి రాష్ట్రంలో చంద్రబాబు ను ముఖ్యమంత్రి గా కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధానిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పదికాలాలపాటు చల్లగా ఉండాలి

**– నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి**

**మడకశిర మేజర్ న్యూస్ :** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు పది కాలాలపాటు ఆయురారోగ్యంతో తులనా డుతు చల్లంగా వుండాలని నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు 74వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని బాలాజీ నగర్ లో ఉంటున్న టిడిపి కార్యాలయంలో తెలుగు తమ్ముళ్లు అట్టహా సంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. జన్మదిన వేడుకలను పురస్కరిం చుకుని చంద్ర బాబు చిత్రాన్ని చిత్రంచిన కేక్ ను గుండుమల సంస్థలతో కట్ చేసి తమ్ముళ్లకు తినిపిస్తూ సమ్రంల వేడుకలను జరుపుకున్నారు. రాష్ట్రంలో రావణ రాజ్యాన్ని తలపించే జగన్ రాజ్యం పోవాలి రామ రాజ్య పాలన అందించే చంద్రబాబు నాయుడు రాజ్యం రావాలని గుండుమల ఆశాభావం వ్యక్తంచేశారు. తమ నేత గుండుమల కేక్ కట్ చేస్తుం డగా జై బాబు జై జై బాబు, జై సిబిఎన్ అంటూపార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. జన్మదిన వేడుక కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,జిల్లా మేడ్చల్ అడ్వైజర్ న్యాయవాది రాధాకృష్ణ,సీనియర్ నాయకుడు సుబ్బారెడ్డి, పట్టణ ,గ్రామీణ కన్వీనర్లు మనోహర్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్,జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షుడు భక్తర్, తాలూకా డాక్టర్ సెల్ అధ్యక్షు డు డాక్టర్ కృష్ణమూ ర్తి,కౌన్సి లర్ ఉమాశంకర్,సోషియల్ మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవీంద్ర,క్లస్టర్ ఇంచార్జిలో కన్నా, నాగరా జు,పార్టీ అనుబంధ సంఘాల నేతలు తదితరులు పాల్గొ న్నారు.



# అవినీతిపరుడు, అహంకారి కేతిరెడ్డిని ఓడిద్దాం

## – టిడిపి బిజెపి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర భవిష్యత్తుకు పాటుపడండి –ఓటర్లను కోరిన సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం మేజర్ న్యూస్ :** అవినీతిలో రారాజుగా ఆరితేరిన అహంకారి కేతిరెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎన్ డి ఏ ధర్మవరం అసెంబ్లీ బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ఓటర్లను అభ్యర్థించారు. బిజెపి అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్ శనివారం మండలంలోని మల్లేపల్లి, తిప్పేపల్లి సుబ్బారావు పేట, నాగులూరు, గొట్లురు, బడనపల్లి గొల్లపల్లి తదితర గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాలలో బీసీ అభ్యర్థి అయిన సత్యకుమార్ యాదవ్ కు పల్లె ప్రజలు నిరాజనాలు పలికారు. మహిళల సైతం హారతులు పట్టి గ్రామాలకు ఆహ్వానించారు. యువకులు సైతం బాణసంచా కాలుస్తూ సత్తి కుమార్ యాదవ్ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. మల్లెని పల్లెలో భారీ గజమాలతో ద్వారా సత్కరించారు. వైసిపి ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా



నష్టపోయారన్నారు. స్థానిక ఎమ్మెల్యే గుడ్ మార్నింగ్ పేరుతో ప్రజా సొమ్మును ప్రైవట్ ఆస్తులు సైతం దోపిడి చేసి దోచేశారన్నారు. అలాంటివారికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడే మోదీ చంద్రబాబు నాయుడు ఆదరిస్తే మీ భవిష్యత్తు మీ పిల్లల ఉద్యోగ భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంట అందించే బాధ్యతను తీసుకుంటుందన్నారు. మీ పిల్లలకి జాబ్ కావాలంటే బాబు కు ఓటు వేసి గెలిపించడం ద్వారానే మీ పిల్లల సాకారం ఫలిస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు తనకున్న అనుభవం తో పరిశ్రమలు తీసుకొచ్చి సంపదను సృష్టించడం ద్వారా మీకు సంక్షేమ పథకాలు అందజేయడానికి ఆయన అనుభవం ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఇక్కడున్న ఎమ్మెల్యేకి ప్రజల శ్రేయస్సు కంటె తమ స్వార్థమే ఎక్కువగా ఉందన్నారు. ఎమ్మెల్యే ఆయన అనుచరులు నియోజకవర్గంలో ఏ స్థాయిలో దోపిడీ చేశారు ఎంత ఇబ్బందులు పెట్టారో మీకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి తమ ఓటును ప్రజలకు ఉపయోగపడే నాయకులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# జగనన్న చేసిన మంచి.. అభివృద్ధి గ్రామాలలో కనిపిస్తోంది

## – గ్రామాల ప్రజలు తమపై చూపుతున్న అభిమానమే నిదర్శనం – ప్రచార కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం, ప్రజల బాగోగుల , సమస్యల పరిష్కారం చేయడం జరిగిందని, తాము ప్రచార కార్యక్రమానికి వెళ్తుంటే ప్రజలు తమకు వివరించి చెబుతు న్నారని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని మరికొమ్మ దిన్నె పంచాయతీలోని మర్రి కొమ్మ దీన్నే, జవకల, ఎర్ర వంకల వారి పల్లి, నల్లగు ట్లపల్లి గ్రామాలలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచార కార్య క్రమాన్ని కొనసాగించారు. ప్రచార కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థికి మహిళలు హారతు లతో స్వాగతం పలకగా, పూల మాల లు వేసి నాయకులు సత్కరించారు.



గ్రామాల్లోని అవ్వ తాతలు, యువతను ఆప్యాయతగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రకటించిన హామీలలో 99 శాతం హామీలు అమలు చేశారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు 600హామీలు ఇచ్చి ఆరు హామీలు కూడా అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి చేసిన అభి వృద్ధి, సంక్షేమం గ్రామా ల ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని తెలియజేశారు. కదిరి ఎమ్మెల్యేగా తాను పోటీ చేస్తున్నాననీ.. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల ని ఆయన కోరారు. అలాగే ముఖ్యమం త్రిగా జగన్మోహన్ రెడ్డి మరోసారి గుర్తించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, లీగల్ సెల్ జోనల్ ఇన్చార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, పారిశ్రామికవేత్త బాలకృష్ణ నాయుడు, సర్పంచ్ భారతమ్మ, నాయకులు ఆది రెడ్డి, తిమ్మారెడ్డి, రామ చంద్రారెడ్డి, షామీర్ భాష, తిరుమల నాయుడు కార్య కర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల వేళ.. గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండండి..

## – స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి
## – జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాప్తాడు మండలంలోని క్రిటికల్ గ్రామాల ప్రజలతో మమేకమైన అదనపు ఎస్పీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎన్నికల వేళ... గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో రాప్తాడు మండలంలోని క్రిటికల్ గ్రామాలైన ప్రసన్నాయపల్లి, రాప్తాడు, పుల్లలరేవు, మరూరులలో గ్రామసభ లు నిర్వహించారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఈసందర్భం గా అదనపు ఎస్పీ మాట్లాడుతూ...ప్రశాంత ఎన్నికలే మాలక్ష్య మన్నారు. ప్రశాంత వాతావరణం కల్పిస్తాం స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు అనుసరించాలని కోరారు. ఏవైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గకుండా ఈ ఎన్నికలలో అందరూ పోలీసులతో సహకరించాలన్నారు. అదనపు ఎస్పీతో పాటు రాప్తాడు సి.ఐ మునిస్వామి , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సుంకులమ్మ పాలెంలో పర్యటించిన -ఎమ్మెల్యే కేతిరెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని 13వ వార్డు సుంకులమ్మ పాలెం లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం పర్యటించారు. వార్డులో పర్యటిస్తూ ప్రజల యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి పార్టీని అధిక మెజార్టీతో గెలిపించి మరోసారి జగనన్న ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనకు ఎంతైనా ఉందన్నారు.అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో టిడిపిని వీడి 10 కుటుంబాలు వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు మారంరెడ్డి రవికుమార్ రెడ్డి వైసీపీలో చేరిక

టిడిపి నాయకులు బుక్ స్టాల్ మారం రెడ్డి రవి కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో శనివారం వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వైసిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో 24వ వార్డులో మున్సిపల్ ఛైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి కౌన్సిలర్ గా గెలుపు కోసంతన శక్తి మేర కృషి చేసినట్లు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధిని చూసి తను వైసీపీలో చేరుతున్నట్లు తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందూపురంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

## – కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

హిందూపురం మేజర్ న్యూస్:– తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శనివారం నాడు తన కార్యాలయంలో తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఘనంగా నిర్వహించారు.అదేవిధంగా బాలకృష్ణ చేతుల మీదుగా కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజినరి కలిగిన అపర చాణిక్యుడు చంద్రబాబు నాయుడు అని, ఆయన రాక రాష్ట్రానికి చాలా ఆవశ్యమని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆ ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం పొంది సీఎం పీఠాన్ని అధిరోహించి అప్పులతో కొరుకుపోయిన ఈ రాష్ట్రాన్ని ఆయన అపూర్వ మేధస్సుతో సంపదను సృష్టించి, రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ సందర్భంగా అభిమానులు చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలని, జై బాలయ్య జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో మహిళలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు చర్యలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు జిల్లాలోని నామినేషన్ల కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. నామినేషన్ కేంద్రంలోకి వెళ్లొచ్చేందుకు ఎంట్రెన్స్, ఎగ్జిట్ ల కోసం ఆర్ ఓ కార్యాలయం చుట్టూ వంద మీటర్ల పరిధిలో ఏర్పాటు చేసిన పాయింట్లలోని బందోబస్తును ఇన్చార్జి పోలీసు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. సదరు పాయింట్ల నుండీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వెళ్లేందుకు అభ్యర్థితో కలిపి ఐదుగురికి మాత్రమే అనుమతిస్తున్నారు.

జిల్లా ఎన్నికల అధికారుల ఉత్తర్వులు ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నారు.



# ధర్మవరంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిదే విజయం

**-సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలు సానుకూలంగా ఉన్నారు**

**-రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలంటే తెదేపా అధికారంలోకి రావాల్సిందే**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ గెలవబోతున్నారని రాష్ట్ర ప్రజలకు త్వరలో మంచి రోజులు రాబోతున్నాయన పట్టణ తెదేపాదిజనసేనది భాజపా నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంనిర్వహించారు. ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ గారి ఆదేశాల మేరకు తెదేపా భాజపా జనసేన పార్టీల నాయకులు ఉమ్మడిగా ధర్మవరం పట్టణంలో గల10, 11,12,13 వ వార్డుల్లో ఉన్న వీధులైన కాగితాల వారివీధి,బోయ వీధి, మార్కెట్ వీధి,దర్గావీధి ప్రాంతాలలో ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీకే పార్థసారధికి మద్దతుగా మరియు ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న భాజపా అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ కి మద్దతుగా తెలుగుదేశంపార్టీది భాజపాది జనసేన పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి పార్టీ కరపత్రాలను అందించి తెలుగుదేశంపార్టీ సైకిల్ గుర్తుకి,భాజపా కమలం గుర్తుకి ఓటు వేయాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులకు వార్డులో ఎక్కడికి వెళ్లినా సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని అర్హులై ఉండి సామాజిక పెన్షన్లు అందని వారు ఇంటి స్థలం రానివారు, నీటి సమస్య,చెత్త బండ్లు, సమస్య విపరీతంగా ఉందని పార్టీ నాయకులు దృష్టికి కాలనీల ప్రజలు తీసుకొచ్చారు. తెలుగుదేశంపార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో బీహార్ తరహాలో అరాచక,విధ్వంసకర పాలన కొనసాగుతుందని సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితుల్లో నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయని ధరల పెరుగుదలకు కారణం వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని వీటిని అన్నింటిని సమూలంగా నిర్మూలించాలంటే చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని చంద్రబాబు నాయుడు గెలుపు ద్వారా రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాన్య, మధ్యతరగతి ప్రజల కుటుంబాలకు మేలు జరగబోతుందనీనాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెదేపాదిభాజపా జనసేనదినాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కామతం కాటమయ్య, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ సోకకుండా గ్రామాల్లో విస్తృత అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేసవి ఎండలు అధికమై ఉష్ణోగ్రతలు ప్రమాద స్థితికి చేరుకుంటున్నాయని, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు గ్రామ గ్రామాల్లో వడదెబ్బ నియంత్రణపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్, సిహెచ్ఓ నాగ రంగయ్య తెలిపారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇంద్రావతి, రాయంపల్లి, నెరమెట్ల గ్రామాల్లో శనివారం వడదెబ్బ నివారణ పట్ల వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్య ఎట్టి పరిస్థితుల్లోనూ ఎండలో తిరగరాదని తెలిపారు. ఎక్కువ సమయం ఎండలో పనిచేయడం వల్ల శరీరంలో నీరంతా చెమట రూపంలో బయటికి వెళ్లిపోయి శరీరం నిర్జలీకరణ కు గురై వడదెబ్బ తగులుతుందని గుర్తు చేశారు. అధిక జ్వరం, తలనొప్పి, మగతగా ఉండటం, అధిక దాహం వేయడం, తూలుతూ నడవడం లాంటివి వడదెబ్బ లక్షణాలుగా సూచించారు. వడదెబ్బ బాధితులను నీడ చాటుకు తరలించి, గాలి తగిలే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగించి వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించాలని వివరించారు. తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని,



మద్యపానం, ధూమపానం, మసాలా ఆహారపు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఇంటిలో లభించే మజ్జిగ, కొబ్బరి బోండాలు, అధిక నీటి శాతం ఉన్న పండ్లు విరివిగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాయంపల్లిలో సిహెచ్ఓ రూప, ఏఎన్ఎం నీలిమ, నేరమెట్ల గ్రామంలో సి హెచ్ ఓ నాగ సురేఖ, ఏఎన్ఎం లలిత, ఆశా కార్యకర్తలు గ్రామస్తులకు వడదెబ్బ సో కకుండా అనుసరించాల్సిన జాగ్రత్తల పట్ల దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిఓ భగవాన్ దాస్, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళితులని అవమానించిన జగన్‌కు తగిన బుద్ధి చెప్పాలి

**- సత్య కుమార్ యాదవ్**

**ధర్మవరం మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ కర్త అంబేద్కర్, దళితులను అవమానించిన ముఖ్యమంత్రి జగన్ కు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ఎన్ డి ఏ ఉమ్మడి ధర్మవరం అసెంబ్లీ బిజెపి అభ్యర్థి సత్తి కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ధర్మవరంలోనీ సి యన్ బి ఫంక్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ , అనుబంధ సంఘల హిందూపూర్ – అనంతపూర్ పార్లమెంట్ నియోజకవర్గం సదస్సు ఎమ్మార్పీఎస్ నాయకులు నరేంద్ర అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి సత్య కుమార్, ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించి, రాష్ట్రంలోని దళితులను వేధిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ధర్మవరం నియోజకవర్గం ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. అలాగే సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో దళితులు అడుగడుగునా వేధింపులకు గురయ్యారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎదిరించిన దళిత డాక్టర్ సుధాకర్ ను పొట్టన పెట్టుకుని వైఎస్ఆర్ ప్రభుత్వంలో దళితుల స్థానం ఏమిటో నిరూపించుకున్నారని చెప్పారు. గతంలో అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన గా ఉన్న పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి



జగనన్న విద్యాదీవెన పథకంగా మార్చి ఆ మహనీయునికి తీరని అవమానం చేశారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు సమర్థిత స్థానం కల్పిస్తామని, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటానికి తామంతా సంఘీభావం తెలుపుతున్నామని, కావున దళితులందరూ బిజెపికి ఓటు వేసి ప్రభుత్వంలో భాగస్వామ్యం పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, గుడిసె దేవానంద్, రాజగోపాల్ దాసు, బూదెప్ప తదితరులు పాల్గొన్నారు.

# గోనుగుంట్లకు ఓటు వేసి గెలిపించండి



**ధర్మవరం మేజర్ న్యూస్..** ధర్మవరం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోట్ల సూర్యనారాయణ ను ఆదరించి గెలిపించాలని ఆయన అభిమానులు ఇంటింటా ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు. ధర్మవరం పట్టణంలోని 20 వార్డు పర్యటిస్తూ పెద్దలను, మహిళలను కలుస్తూ రాబోయే ధర్మవరం అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ శాసనసభ్యులు శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ అన్న ఇండిపెండెంట్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నారని మీ ఆశీర్వాదం అందజేయాలని వారి కోరారు., కావున మీరందరూ అన్నను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాల నీ వారి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డిష్ రాజు, అంబారపు శ్రీనివాసులు వార్డు ఇన్ చార్జు ఓలేటి మురళి, గ్యాస్ శీనా, , నారాయణ స్వామి యాదవ్, హరికిష్ణ,జగదీష్, గిరిధర్, ,ప్రకాష్,నబీరసూల్, షెక్షావలి. బెస్తశివ, రాజారెడ్డి, రామచంద్ర, శ్రీనివాసులు,బండ్లపల్లి రాజు,అనిల్.పూజారి మల్లికార్జున.చిదంబరయ్య, రషీద్, నాగేంద్ర, బొట్టు శీనా,కాశం, జాస్తీ ప్రకాష్, సుబ్రమణ్యం,ఇమామ్ సాబ్, ఓంటికొండ రాము, నారా రని, బాలాజీ, రంగా, గంధమనేని నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ నందు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుక లను బొబ్బిలి రామ్మోహన్, దేవాం గం శ్రీనివాసులు, వేణు ఆధ్వ ర్యంలో భారీ ఎత్తున నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపిటిసి నిమ్మల యువశేఖర్, మండల కన్వీనర్ సోమశేఖర్ విచ్చేయడం జరిగింది. తోలుతా కేకును కట్ చేసి కార్యకర్తలు పంచారు. అనంతరం బాబు జిందాబాద్ అంటు నినాదాలు చేస్తూ నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఆనందాయాకమని, అయన నిండు నూరేళ్ళు జీవించాలని ఆకాంక్షించారు. ఈ రాష్ట్రము అభివృద్ధి చెందాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జయరాం, కిషోర్ రాయల్, వాల్మీకి సోమశేఖర్, శ్రీనివాసులు, శ్రీనివాస్ నాయక్, శివప్ప, వెంకటరెడ్డి, తిప్పరాజుపల్లి రాజా, మునిస్వామి, కాటేపల్లి నరేష్, జెరీ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే...

**-విస్కృత ప్రచారంలో వైకాపా నాయకులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మణికంఠ కాలనీ షిరిడి నగర్ ప్రచారంలో భాగంగా నవరత్నాల రూపకర్త, సంక్షేమానికి మెచ్చిన నాయకుడు, మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రి చేసుకుందామని శనివారం నిర్వహించిన విస్తృత ప్రచారంలో వైకాపా నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధితో పాటు పెనుకొండ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి తోడ్పడుదామని, ప్రతి ఒక్కరికి "ఫ్యాన్" గుర్తుపై ఓటు వేసి, వేయించి, మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి కే.వి ఉషశ్రీ చరణ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్క ఓటరుతో అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత రమాకాంత్ రెడ్డి, సోమందేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి, సోమందేపల్లి మండల వైస్ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కంబాలప్ప, సోమందేపల్లి మండల జెసిఎస్ కన్వీనర్ షేక్ ఇమామ్ వలి, సజ్జ రెడ్డి, గుడిపల్లి కళ్యాణ్, చాలకూరు జగదీష్, లాలే పల్లె రవీంద్రారెడ్డి, గాజుల సంజీవరాయుడు, కృష్ణారెడ్డి, కదిరేపల్లి కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ఈడిగ నారాయణ, కొత్తపల్లి బెస్త నాగభూషణం, కొత్తపల్లి కుమార్, వడ్డే నారాయణ, రంగేపల్లి నరసింహమూర్తి, ఎస్సీ నాగరాజు, బాబావాలి, పృధ్వి, చాకలి రంగనాథ్, కెంపెన్న గారి సోమశేఖర్, చాకలి తిప్పన్న, గాజుల నరసింహమూర్తి, గాండ్ల పక్రుద్దీన్, వడ్డె మారుతి, ఎస్ ఆదినారాయణ, ఉప్పర మూర్తి, నల్లగొండ రాయనపల్లి వెంకటేశులు, వెంకటేశులు వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంజీవరాయ విద్యానికేతన్‌లో కల్చరల్ ప్రోగ్రామ్స్



శింగనమల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చిన్న మట్ల గొంది గ్రామంలో సంజీవరాయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు వేసవి స్కూల్లో శనివారం కల్చర్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ సింగనమల మండలం చిన్నమట్లగొంది గ్రామంలో సంజీవరాయ హై స్కూల్ ఏర్పాటు చేసి ఇంతమంది విద్యార్థినిలకు విద్యను అందిస్తున్నందుకు తమకెంతో సంతోషంగా ఉందన్నారు. ఎంతోమంది అనాధ పిల్లలను తన ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదివిస్తూ వారికి భవిష్యత్తును ఇస్తున్నందుకు ఎంతో సంతోషకరమని తెలిపారు. విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులు ఈ కల్చర్ ప్రోగ్రాం కి విద్యార్థి విద్యార్థినీలు డాన్సులతో ఆటపాటలతో తల్లిదండ్రులను అలరించారు. ముందుండి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పార్నపల్లి రామాంజనేయులు, టీచర్స్ మంజులవాని, భాగ్యలక్ష్మి, కృష్ణవేణి ,ఝాన్సీ, హరిత ,చరిత ,రిప్కా ,పుష్ప ,కల్పన, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అధినేత చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ గాలివీస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు పుట్టపర్తి మండల కేంద్రంలో హనుమాన్ టెంపుల్ దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అంతకుముందు టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వచ్చేలా చంద్రబాబును ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పుట్టపర్తి లో టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డిని హిందూపురం పార్లమెంటు టిడిపి ఉమ్మడి అభ్యర్థి పార్థసారథి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు పుట్టపర్తి మండల కేంద్రంలోని తదితర ప్రాంతాల్లో ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు, రామకృష్ణ, సాలెక్క గారి శ్రీనివాసులు, శాలెక్క గారి వాణి శ్రీనివాస్, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పిటిసి నారాయణ, మాజీ సర్పంచ్ శివ, మాజీ డీలర్ చంద్ర, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, మహిళ నాయకురాలు మాధవి, రాధ, మని, చికెన్ వెంకటేష్, కిరణ్, హర్ష, బాబు, అనిల్, రామారావు లక్ష్మీపతి పుట్ల గంగాధర్ టీడీపీ, జన సేన, బీజేపీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పె డపల్లి సమీపంలో డీఎస్పీఓ నాగభూషణ్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎన్ఫో ర్స్మెంట్ సూపర్డెంట్ సుబ్రహ్మణ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెడపల్లి సమీపంలోని వెల్కమ్ బోర్డు వద్ద ఎక్సైజ్ సిఐ కన్నయ్య, ఎస్సై రమణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బెంగళూరు వైపు నుండి వస్తున్న మారుతి సుజుకి కారు కే ఏ 04 ఎండి 3719 వాహనంలో 7 బాక్సులు కర్ణాటక మద్యం 672 టేట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దాని విలువ 26860 రూపాయలని తెలిపారు. వీటిని తరలిస్తున్న జుట్టప్ప గారి నరసింహమూర్తిని పోలీసులు అదుపులో తీసుకొని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు. మద్యం తరలిస్తున్న కారును సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## ఉపాధి కూలికి పాముకాటు



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని పి.కొత్తపల్లి రాజమోల్ల పల్లి పరిసరాల్లో జరు గుతున్న మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం యందు జరు గుతున్న కందకాలు పని చేస్తుండగా ఆంజనేయులు అనే వ్యక్తి పాముకాటుకు గురి అయ్యారు. వెంటనే తోటి ఉపాధి కూలీలు కదిరి ప్రభు త్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనం తపురం కు తరలిం చారని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెల్సుకున్న ఎపివో మంజుల తన సిబ్బంది తో కలసి ఉపాధి కూలిని పరామర్శించారు.వారి కి అండగా ఉంటామని తెలిపారు.

## వైకాపాకు చెందిన వందలాది మంది నాయీబ్రహ్మణులు టిడిపిలో చేరలేదు

### – రాష్ట్ర నాయీబ్రాహ్మణ వెల్ఫేర్,డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ యాల్లనూరు ప్రసాద్




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము నగరంలో ఇటీవల వైకాపాకు చెందిన వందలాది మంది నాయీ బ్రహ్మణులు టిడిపిలో చేరినట్లు కొన్ని పత్రికల్లోనూ, సోషల్ మీడియాలో అవాస్తలను ప్రచురించారని రాష్ట్ర నాయీబ్రాహ్మణ వెల్ఫేర్,డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ యాల్లనూరు ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యల్లనూరు ప్రసాద్ మాట్లాడుతూ టిడిపిలో ఉన్న నాయి బ్రాహ్మణులనే తిరిగి కండువాలేసి పార్టీలో చేర్చుకుని వైకాపా నుండి చేరారని గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందని ప్రసాద్ అన్నారు. మాజీ సీఎం, చంద్రబాబు నాయుడు సచివాలయం సాక్షిగా నాయి బ్రాహ్మణులకు తోకలు కత్తిరిస్తానంటూ దేవాలయం లాంటి సచివాలయంలోకి మిమ్మల్ని ఎవరు రాణించారని అవమానకర రీతిలో బెదిరించాడో రాష్ట్ర ప్రజలందరికి తెలుసునన్నారు. ఆత్మగౌరవం కలిగిన నాయి బ్రాహ్మణులు ఎవరు తెలుగు దేశం పక్షాన ఉండాలని అలా ఎవరైనా ఉన్నారంటే వారు స్వార్థ ప్రయోజనాల కోసం ఉన్నవారే తప్ప కుల ఆత్మగౌరవం కోరుకునే వారు కాదన్నారు. నాయీ బ్రాహ్మణులకు టిడిపి ప్రభుత్వంలో న్యాయం జరిగిందా ? వైసీపీ ప్రభుత్వంలో న్యాయం జరిగిందా అనే దానిపై టిడిపి నుంచి ఎవరైనా సరే డీబెట్‌కు సిద్దమా అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్తు ,సెలూన్ షాపులకు పదివేల రూపాయలు, 1150 దేవాలయాలలో తిరుమలతో కలిపి పాలక వర్గాలలో సభ్యత్వం కలిపించి ఆత్మగౌరవం కాపాండిందని తెలిపారు. అనంత అభివృద్ధికి చిరునామా అనంత వెంకటరామిరెడ్డి అని, ఆయన హాయంలో నగరంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని కొనియాడారు. ఈనెల 22న అనంతపురం అర్బన్ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న అనంత వెంకట్రామిరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి నాయి బ్రాహ్మణులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. మే 13వ తేదీ జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ ఆర్సిపీ, ఎంపీ ఎమ్మెల్యే, అభ్యర్థులు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని నాయి బ్రాహ్మణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు బ్రహ్మ రుద్ర ,వాయిదా కళాకారుల అధ్యక్షుడు శివకుమార్ ,ఎర్రి స్వామి ,నరేంద్ర పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంతో ఉండాలి : మాజీ ఎమ్మెల్యే ఈరన్న



మడకశిర మేజర్ న్యూస్ : ప్రపంచంలోనే అత్యున్నత రాజకీయ మేధావిగా ఖ్యాతి గడించిన,పరిపాలన అధ్యక్షుడు,ఆర్థిక మేధావి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అని మాజీ ఎమ్మెల్యే ఈరన్న ప్రశంసలతో ముంచెత్తారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు 74వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఈరన్న ఆధ్వర్యంలో పెనుగొండ రోడ్డు లో ఉంటున్న పార్టీ కార్యాలయంలో అంబర్ అని అంటే రీతిలో జన్మదిన వేడుకలను తమ్ముళ్ళతో కూడి ఘనంగా జరుపుకు న్నారు.జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యేజన్మదిన కేకును కట్ చేసి తమ్ములకు తినిపించి సంబరాలు జరుపుకున్నా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచమే గర్వించదగ్గ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నమేధావి చంద్రబాబు అని ప్రశంసిం చారు. ఉమ్మడి తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమీ శ్రేణులతో కూడి నారా చంద్రబాబు ఆయురారో గ్యాంతో వర్ధిల్లాలని ఆశించారు.ఈ సందర్భంగా జన్మదిన వేడుకలు అనంతరం పార్టీ కార్యాలయం ముందు పలువురు తెలుగు తమ్ముళ్ల బైటాయించి గతవారం రోజులుగా అభ్యర్థి సునీల్ మార్పు జరుగుతుందన్న వదంతులు వినవస్తుండ డంతో జీర్ణించుకోలేని తమ్ము ళ్లు సౌమ్యుడు,స్థానికుడు డాక్టర్ సునీల్ ముద్దు స్థానికే తర్లు వద్దు అంటూ నినాదా లు చేయడం విశేషం. జన్మ దిన వేడుకల్లో రాష్ట్ర కుంచి టిగ ఒక్కలిగ సాధికారిక చైర్మన్ పాండురంగప్ప,జిల్లా తెలుగు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఉగ్ర నరసింహ, మాజీ ఎంపీపీ కృష్ణమూ ర్తి,మాజీ సర్పంచ్ శివ రుద్రప్ప,దళిత నాయకుడు కెంచప్ప,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓబులేసు, మాజీ సర్పంచ్ సావిత్రమ్మ మాధవరాజు, మాజీ మండల కన్వీనర్ రామాంజినేయులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఈశ్వర్ సాగర్ ,యువ నాయకుడు నాగరాజు, ఉమ్మడి కూటమిల శ్రేణులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన సర్పంచ్ విష్ణుమూర్తి

### – ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిమ్మమ్మ మర్రిమాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ విష్ణు మూర్తి , వారి అనుచరులతో కలిసి 15 కుటుంబాలు కదిరి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంక టప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. పార్టీలో చేరిన వారిని పసుపు కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనం తరం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఎడిఫై వరల్డ్ స్కూలుకు ప్రభుత్వ అనుమతులు మంజూరు...

### – అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యాబోధన...
### – ఎడిఫై పాఠశాల చైర్పర్సన్ సిహెచ్ కామేశ్వరి

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం వరియంపేట గ్రామంలో స్థాపించిన ఎడిఫై వరల్డ్ పాఠశాలకు 1 నుండి 8 వ తరగతి వరకు విద్యా శాఖ నుండి అన్ని అనుమతులు మంజూరు అయ్యాయని ఎడిఫై పాఠశాల చైర్పర్సన్ సిహెచ్ కామేశ్వరి తెలిపారు. శనివారం పాఠశాల కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి బోధన విధానంతో విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఎడిఫై పాఠశాల ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ అవకాశాన్ని అనంత జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రవీణ్, నవీన్, హెచ్ఆర్ ప్రశాంతి సిబ్బంది పాల్గొన్నారు.



## పలు వార్డులో ప్రజాగళం నిర్వహించిన గుమ్మనూరు సోదరులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు వారి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు గుమ్మనూరు శ్రీనివాసులు గుంతకల్లు పట్టణంలోని 23 మరియు 24 వ వార్డుల్లో ప్రజాగళం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డుల్లోని ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలని ప్రజల్లోకి తీసుకెళ్లి వారి మద్దత్తుని కోరారు. మన గుంతకల్ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గుమ్మనూరు జయరాంకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్లు చక్లి సేన, సప్లయర్ హనుమంతు, కె.సి. హరి, పెద్ద బాబు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త వాసగిరి మణికంఠ, బీజేపీ నాయకులు ముక్కన గారి రామాంజి, 17వ వార్డ్ ఇంచార్జ్ చిప్పగిరి ప్రతాప్, అంజి, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, మరియు తదితర టీడీపీ, బీజేపీ, జనసేన ఇంచార్జ్లు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ రెడ్డి



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామం నందు ఇంటింట ప్రచారంను కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించడం జరిగినది. గ్రామస్థాయి సమస్యల పైన ప్రజలతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినది. ప్రజల ద్వారా తెలిసిన సమస్యలను నీటి వసతి సరిగ్గా లేదని, అలాగే రోడ్లు, కాలువలు, పారిశుద్ధ లోపంతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని మధుసూదన్ రెడ్డికి విశ్లేషించడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి వేస్తామని కానీ ఆచరణలో మాత్రం సాధ్యం కాలేదని మధుసూదన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు నిర్లక్ష్యం చేస్తూ సర్పంచులకు నిధులు ఇవ్వక గ్రామస్థాయిని అభివృద్ధికి నోచుకోక గ్రామస్థాయిలో గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు వీరందరి సమస్యలు తీర్చుటకు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని వై మధుసూదన్ రెడ్డి ప్రజల్ని కోరడం జరిగింది. నన్ను గెలిపించిన తర్వాత మీ సమస్యలు రెండేళ్లలో నేను తీర్చకపోతే నా ఎమ్మెల్యే అభ్యర్థిస్తాన్ని కూడా రాజీనామా చేసి ప్రజలతో కలిసి పోరాడుతానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగినది.ఇందుకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించింది దీంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా 10 సంవత్సరాలపాటుగా ఉపాధి హామీ కూలీని 400 రూపాయలు పెంచుతామని మహాలక్ష్మి పథకం కింద ఇంటిలో ఒక మహిళకు రూ.8333లు అలాగే సంవత్సరానికి లక్ష రూపాయలు ప్రకారం ఐదు సంవత్సరాలు ఆ కుటుంబానికి లభిస్తామని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రైతుకు పంట గిట్టుబాటు ధర కల్పిస్తామని, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని ఇలా చెప్పేవి చెప్పుకోకున్నటివి ఎన్నో పథకాలు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని చేసేదే చెప్తుందని ప్రజలకు వివరించడం జరిగినది.

## హనుమిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హనిమిరెడ్డి పల్లి గ్రామంలో మండలప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యా శాఖ అధికారి పి. మల్లారెడ్డి హాజరుకావడం జరిగింది ఈ సందర్భంగా ఈ పాఠశాలలో చదివిన విద్యార్థికి ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ కు వై గణేష్ ఎన్నిక కావడంతో ఆ విద్యార్థినిని ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు, స్కాలర్ షిప్ సాధించిన విద్యార్థిక ి ప్రధానోపాధ్యాయులు హుస్సేన్ పీరా నగదు బహుమతి రూ.5000లు, అలాగే ఇదే పాఠశాలలో చదువుతున్న లిఖిత కురుగుంట రెసిడెన్షియల్ పాఠశాల నందు సీటు సాధించడంతో ఆ విద్యార్థినికి హెచ్ఎం హుస్సేన్ పీరా ఉపాధ్యాయురాలు గాయత్రి రూ.1500లు అందజేయడంతో ఆ నగదు బహుమతిని ఎంఈఓ మల్లారెడ్డి చేతులమీదుగా విద్యార్థికి అందజేశారు. అనంతరం ఎంఈఓ మల్లారెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని చిన్న గ్రామమైన హనిమిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థికి ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ షిప్ రావడం ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమ ప్రవేశాలు..

### చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ధనార్జనే ధ్యేయంగా పట్టణంలోని ఆంగ్ల మాధ్యమ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేసి అక్రమ ప్రవేశాలకు తెర తీశారని, తమకు ఏమి పట్టనట్టు మండల విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు భీమేష్, రాయలసీమ విద్యార్థి యువజన సంఘం జిల్లా కన్వీనర్ చిరంజీవి విమర్శించారు. శనివారం విద్యార్థి సంఘాల నాయకులు సంబంధిత వినతి పత్రాన్ని రెండో మండల విద్యాశాఖ అధికారిని రమాదేవికి అందజేశారు. పట్టణంలోని ప్రైవేట్ ఆంగ్ల మధ్యమ పాఠశాలల అక్రమ అడ్మిషన్లను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తికాక మునుపే 2024-25 ఏడాదికి సంబంధించి అడ్మిషన్లు జరుపుతున్నారని తెలిపారు. ప్రవేట్ బడుల యాజమాన్యాలు మండల వ్యాప్తంగా గ్రామాల్లో పోటీపడి అడ్మిషన్ల కోసం తమ ప్రచార సరళని కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. తొలుత మాయమాటలతో విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి తమ పాఠశాలలో ప్రవేశాలు జరుపుకుంటారని, అనంతరం వేలకు వేలు ఫీజుల వసూళ్లే లక్ష్యంగా వారిని వేధించడం రివాజుగా మారుతోందన్నారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, టై ఇతరత్రా సామాగ్రి పాఠశాలల్లోనే విక్రయాలు జరుపుతూ విద్యా కేంద్రాలను వ్యాపార కేంద్రాలుగా మార్చేస్తున్నారని మండిపడ్డారు. ప్రయాణ చార్జీల పేరుతో రాకపోకలకు తడిచి మోపెడు డబ్బులు యదేచ్ఛగా వసూలు చేసి విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్న ట్లు తెలిపారు. కొన్ని ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో అర్హత లేని ఉపాధ్యాయుల చేత బోధన కొనసాగిస్తు న్నారని, ప్రభుత్వ ఉత్తర్వుల కు ఇలాంటి చర్యలు వ్యతిరేకమని తెలిసినా మండల విద్యాశాఖ అధికారులు వారిని ప్రోత్సహించడం సమంజసం కాదని గుర్తు చేశారు. అక్రమాలకు పాల్పడుతున్న ఆంగ్ల మాధ్యమ పాఠశాల యాజమాన్యాలపై ఇప్పటి నుంచే తమ వంతు చర్యలకు ఉపక్రమిం చాలని కోరుతున్నట్లు తెలిపారు. లేదంటే అన్ని విద్యార్థి సంఘాలను సమన్వయం చేసుకొని విద్యాశాఖ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జీవానంద రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యువనాయకుడు గుమ్మనూరు ఈశ్వర్



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం తనయు డు యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పి జె ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తిరుమల జీవానంద రెడ్డి ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమా లు చేసి ప్రజలు మనసు గెలుచుకున్న మహా నాయకుడు పిజెఆర్ అని ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి వాటి కోసం పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి జీవానంద రెడ్డి అని నియోజకవర్గం ప్రజలు అనుకోవడం తాను విన్నాను అని, ప్రతిపక్షంలో ఉండి అధికారపక్షం పైన ఉక్కు పాదం మోపిన వ్యక్తి పెరుమాళ్ళ జీవానంద రెడ్డి అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కోసం కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం గెలుపు కోసం తమతో కలిసి పనిచేయాలని పెరుమాళ్ళ జీవానంద రెడ్డి ని కోరారు. స్పందించిన పెరుమాళ్ళ జీవానంద రెడ్డి తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆయన ఆజ్ఞని శిరసావహిస్తూ వచ్చే ఎన్నికల్లో గుంతకల్లు కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం గెలుపు కోసం పనిచేస్తానని ఈ సందర్భంగా ఈశ్వర్ హామీ ఇచ్చారు.



## ఇష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలి

### - ఎంఈఓ తిప్పేస్వామి

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులతో పాటు గురువుకు మంచి పేరు తీసుకురావాలని మండల విద్యాశాఖ అధికారి తిప్పేస్వామి విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని విద్యుత్ కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం సరస్వతి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల మండల విద్యాశాఖ అధికారి విద్యార్థులతో మాట్లాడు తూ ప్రతివిద్యార్థి కష్టపడిచదివి ఉన్నతస్థాయికి ఎదగాలని, మహిళలను, పెద్దలను గౌరవించడం మంచి అలవాట్లు నేర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంపాపతి, సునీత పలువురు ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన 10 కుటుంబాలు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అననంతపురం జిల్లా శెట్టూరు మండలం యాటకల్లు గ్రామం వైసీపీకి చెందిన 10 కుటుంబాలు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ శెట్టూరు బోయ పల్లికేష్, గోళ్ళ రుద్రన్న, పడమటి అశోక్, బెస్త కృష్ణమూర్తి, బోయ కరిఓబులి, నీరుగంటి రామంజి, చాకలి చంద్రశేఖర్, బోయ వన్నూరుస్వామి, బోయ అనిల్, బోయ ఎర్రప్ప లు కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకుని టీడీపీలో చేరారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, యాటకల్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరాలకు శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం ఎస్ కే (సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్) ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాలకు ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినే టర్లు టి.రాజు, రఘువీర, దిలీప్, శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్ కే(సమాజ క్రాంతి) చారిటబుల్ ట్రస్ట్ మండల వ్యాప్తంగా 18 విలువల బడులను నిర్వహిస్తుంది. అన్ని విలువల బడుల పరిధిలోను విద్యార్థులకు వేసవిశిక్షణ శిబిరాలను ప్రారంభిస్తున్నారు. ఈ శిక్షణా శిబిరాల్లో విద్యార్థులకు భాషాసామర్థ్యం, బేసిక్స్, ఆటలపోటీలు, చిత్రలేఖనం, కళారూపాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనే విద్యార్థులు ఆయాగ్రామాల పరిధిలో ఉన్న విలువలబడి ఉపాధ్యాయులకు వంద రూపాయలు చెల్లించి వారి పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడుగా అనిల్కుమార్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షులుగా బెలుగుప్ప మండల పరిధిలోని రమనేపల్లి గ్రామానికి చెందిన కలప్ప అనిల్ కుమార్ ను ఎన్నికైనట్లు తెలిపారు. ఈ నెల 19వ తేదీ హ్యూమన్ రైట్స్ కార్యాలయం రాయచోటి నందు నియామక పత్రంను రాష్ట్ర అధ్యక్షుడు అంకిరెడ్డి ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎక్కడైనా మానవ హక్కుల భంగం కలిగితే వాటిపై స్పందించి మానవ హక్కులపై పోరాడుతానని ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యలు తీరుస్తానని తెలిపారు.

## పులమతిలో వైఎస్ఆర్సిపి విస్తృత ప్రచారం



లేపాక్షి మేజర్ న్యూస్:- సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వైయస్సార్సీపి హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి టిఎన్ దీపిక మండల పరిధిలోనిపులమితి గ్రామపంచాయతీ పులమితి, బసవనపల్లి,సడ్లపల్లి గ్రామాలలో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్సిపి పార్టీ చేసిన అభివృద్ధి పనులను గుర్తించాలని,అందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మరోసారి సీఎం గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గంలో 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని గెలిపిస్తున్న అభివృద్ధి పనులు చేపట్టడంలో చాలా వెనుకబడి ఉందని అలాంటి పార్టీకి ఓటు వేసి మోసపోకండి అని పేర్కొన్నారు. అదేవిధంగా 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా గెలిచినా బాలకృష్ణ ఎప్పుడైనా వచ్చి ప్రతి ఊరికి, ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నడా, పార్టీ నాయకుల ఫంక్షన్లకు మాత్రమే ఇక్కడికి వచ్చారు. కరోనా కష్టకాలంలో ప్రజల బాగోవులను గాలికి వదిలేశారు. గెలిచి హైదరాబాదులో ఉంటున్నారు. ఎప్పుడు అందుబాటులోనే ఉండరు. నేను ఇక్కడ స్థానికంగా ఉండే వ్యక్తి, మీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడూ మీకు హిందూపురంలోనే అందుబాటులో ఉంటా. ఈ సారి 2024లో జరుగు ఎన్నికలలో మహిళలకు పెద్దపీట వేస్తూ హిందూపురం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈసారి వైఎస్ఆర్సిపి తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా టిఎన్ దీపిక అనబడే నాకు, ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మ అవకాశాలు కల్పించడం జరిగింది కావున ప్రజలు అత్యంత మెజారిటీతో ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అశ్వర్థ నారాయణ, మండల కన్వీనర్ నారాయణస్వామి, జడ్పిటిసి బాణాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జేసీస్ కన్వీనర్ మారుతి రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగజ్యోతి ప్రభాకర్, నాయకులు కరియప్ప, చలపతి, మంజునాథ్, ఆదినారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, సుబ్బు,మంజునాథ్, రామంజి, శిరివరం జయరాంరెడ్డి ,తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా గేమేనాయక్ తండా పంచాయతీలో వైసిపి నాయకులు ప్రచారం..



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గేమేనాయక్ తాండ, సిజి ప్రాజెక్ట్, ఉంగరాల పల్లి, దిగువ తొట్లి పల్లి గ్రామాలలో శనివారం మాజీ సమన్వయకర్త ఇస్మాయిల్, సాదత్ అలీ ఖాన్ లతో పాటు మండల నాయకులు గ్రామాలలోని ప్రతి ఇంటికి తిరుగుతూ రాబోవు ఎన్నికలలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మక్బుల్ అహ్మద్ ను, యంపి అభ్యర్థి బోయ శాంతమ్మ ల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్య మంత్రిగా చేసుకోవా ల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూధన రెడ్డి , కొక్కంటి శ్రీనివాసులు నాయుడు , నీలకంఠ రెడ్డి గణేష్ రెడ్డి , కొండ మల్లికార్జున, సర్పం చులు సురేష్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, దొరస్వామి, పూల శీన, మోహన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రెడ్డి పీరా, ముస్తఫా, అలీ, మోరాలపల్లి వెంకటరమణ, సోషల్ మీడియా కో కన్వీనర్లు కార్తికేయచారి, తలారి వెంకట చలపతి. వైసీపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక మహిళా టైల రింగ్ సెంటర్ నందు శనివారం మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలు గుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ముందుగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పెట్టడం జరిగింది. జై బాబు.. జై జై బాబు అంటూ నినాదాలు చేస్తూ ఇలాంటి పుట్టి నరోజు కార్యక్రమం మరెన్నో జరుపుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల కన్వీనర్ తోట సరోజ మ్మ, అరటికాయలు రవి, గుడిపల్లి రెడ్డప్ప రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, పీజీ మల్లికార్జున, కావిడి ప్రవీణ్ కుమార్ వార్డ్ మెంబర్ దామో దర, శ్రీరాముల నాయక్, మాభాష, దస్తగిరి, వి.రమణ, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ గురుకులాల్లో ఐదవ తరగతిలో మిగులు సీట్లకు కౌన్సెలింగ్

### - 26న బాలురకు పెద్దపప్పూరు, 29న బాలికలకు కురుగుంట పాఠశాలలో -ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ.మురళీకృష్ణ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము, సత్యసాయి జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో మిగులు సీట్ల భర్తీకి బ్రాగ్ సెట్ -2024లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వచ్చిన మార్కుల ఆధారంగా ఈనెల 26న, 29 తేదీలల్లో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ.మురళీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఐదవ తరగతిలో బాలుర పాఠశాలల్లో 110 ఖాళీ సీట్లు ఉన్నాయని, బాలికల పాఠశాలల్లో 120 ఖాళీ సీట్లు 1:3 నిష్పత్తిలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కౌన్సిలింగ్ సీట్ల భర్తీ పూర్తిగా విద్యార్థులకు వచ్చిన మార్కులు, ర్యాంకు ఆధారంగా భర్తీ చేయడం జరుగుతుందని, బాలురకు ఈనెల 26న బి.పప్పూరు గరుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. బాలికలకు అనంతపురము



రూరల్ మండలం కురుగుంట బాలికల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మార్కుల ఆధారంగా ఎంపికైన విద్యార్థులకు ఇప్పటికే సమాచారం వారి తల్లితండ్రుల సెల్ఫోన్లకు సమాచారం అం దించామని తెలిపారు. బాలబాలికలకు నిర్దేశించిన కేంద్రాలలో ఉదయం 9గం టలకు కౌన్సిలింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. బాల,బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న 230 సీట్లకు 1:3 నిర్ణీత తేదీలల్లో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, కౌన్సిలింగ్‌కు హాజరైన విద్యార్థులందరికి సీటు గ్యారెంటీ లేదని జిల్లా సమన్వయయ అధికారి తెలిపారు. ఏదైనా సందేహాలకు దగ్గరలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల లేదా, డిసివో కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## యువకుడిపై రాళ్లతో దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రాంనగర్ 80 ఫీట్ రోడ్డులో సురేష్ కుమార్ అనే యువకుడి పై బుక్కరా యసముద్రం కు చెందిన కుమార్ అనే వ్యక్తి రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. ఉదయం తనకు చెల్లించాల్సిన అప్పు తీర్చమని దాడికి పాల్పడినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు. కుమార్ అనే వ్యక్తి దగ్గర 50,000 వారం వడ్డీకి తీసుకున్నట్లు అయితే వాటికి సంబంధించి 1,50,000 ను చెల్లించాలని మరింత డబ్బులు చెల్లించాలని తనపై ఒత్తిడి చేసి తనను తీవ్రంగా గాయపరిచినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## భారత చైతన్య యువజన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం అభ్యర్థిగా బెడుదూరు డాకరాజు



తాడిపత్రి మేజర్ న్యూస్ : భారత చైతన్య యువజన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ బెడుదూరు డాక రాజు నియమిస్తూ బీఫామ్ అందజేసినట్లు శనివారం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక రాజు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి టికెట్ కేటాయించినందుకు ఆనందంగా ఉంది అన్నారు. అలాగే పార్టీ యొక్క సిద్ధాంతాలను అనుసరించి నడుచుకుంటానని అలాగే నాకు అవకాశం ఇచ్చిన అధ్యక్షులు రామచంద్ర యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## నామినేషన్ దాఖలు చేసిన డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు శనివారం తన నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలని తాసిల్దార్ కార్యాలయం నందు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంభూపాల్ రెడ్డికి అందజేశారు. నామినేషన్ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సేవయే పరమావధిగా ముందుకు వెళుతున్నట్లు తెలియజేశారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మైనార్టీలకు మేలు చేస్తున్న అనంతకు మద్దతుగా ఉందాం

### - నగర మేయర్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

అనంతపురం నగరంలో మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మైనార్టీలతోపాటు అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని వైసీపీ మైనార్టీ నేతలు కోరారు. నగరంలోని మేయర్ మహమ్మద్ వసీం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నగర మేయర్ మహమ్మద్ వసీం,జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ , వైసిపి మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్,కార్పొరేటర్ ఇషాక్ లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని అనంతమైన అభిమానం అనంత ప్రజలు చూపాలని ఆయన కోరారు. నగరంలోని కోర్టు రోడ్ లోని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నివాసం నుండి టవర్ క్లాక్ సప్తగిరి సర్కిల్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగుతుం దన్నారు. గత 40 ఏళ్లుగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కుటుంబం నగరంలో అన్ని మైనార్టీ కుటుంబాలతో అనుబంధాన్ని కలిగి ఉందన్నారు. గత 5 ఏళ్లుగా నగరంలో రూ. 1045 కోట్లు ఖర్చు చేసి అన్ని ప్రాంతాల్లో రోడ్లు,డ్రైనేజీలుఅభివృద్ధితోపాటు మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇచ్చి అనంతపురం నగరాన్ని అభివృద్ధి పదంలో నడుపుతున్నారన్నారు. అనంతపురం నగరంలో మైనార్టీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందేలా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అండగా నిలుస్తున్నారన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కానీ, నేడు ఇంటింటికి వైసిపి కార్యక్రమంలో కానీ ప్రజల వద్దకు వెళ్లినప్పుడు ఆపూర్వ ఆదరణ నగర ప్రజలు చూపుతున్నారన్నారు. ప్రజలంతా వైసిపి వెంటే ఉన్న తీరు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ మైనార్టీలకు అండగా ఉండే కుటుంబం అనంత కుటుంభమని,నగరంలో మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత సాధించారన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నేత అనంత వెంకటరామిరెడ్డి అని మరోమారు గెలుపించుకుని నగర రూపురేఖలు మార్చుకుండామని పిలుపునిచ్చారు. కార్పొరేటర్ ఇషాక్ రంజాన్,ఉగాది లను ఏ విధంగా పండుగ వాతావరణంలో చేసుకున్నామో అనంత వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంను కూడా అదే రీతిలో పండుగ వాతావరణంలో నగర ప్రజలు అశేష జనసంద్రం మధ్య చేసుకుందామని పిలుపునిచ్చారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సాయం



శెట్టూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన నిరుపేద విద్యార్థిని షేక్ సమీరా కు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేశారు. వివరాల్లోకి వెళ్తే పట్టణానికి చెందిన షేక్ సమీరా కర్నూలు పట్టణంలో బ్రిందావన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు సైన్స్ కళాశాలలో డిప్లొమా (సిఎస్ఇ బ్రాంచ్) 3వ సంవత్సరం చదువుతోంది. కాలేజ్ ఫీజు రూ.30,000లు కట్టలేక కళాశాలకు వెళ్ళలేక 2నెలల నుండి ఇంటివద్దనే ఉంది. విద్యార్థిని తండ్రి షేక్ ఇనాద్ భాష కార్పెంటర్ పని చేస్తూ పని ద్వారా వచ్చిన డబ్బులు ఇంటి ఖర్చులకే సరిపోతుందని పిల్లల చదువులకు చేసిన అప్పులు ఎక్కువై కళాశాల ఫీజు కట్టలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పత్రికలు సోషల్ మీడియా ద్వారా ట్రస్ట్ గురించి తెలుసుకొని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించగా ట్రస్ట్ తరపున రూ.15000లు ట్రస్ట్ సభ్యుడు లోకేష్ రూ.10,000లు మొత్తం రూ.25,000లు విద్యార్థిని సమీరా మరియు తన తల్లి షేక్ హసీనా కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ ఛైర్మెన్ సురేష్ సభ్యులు లోకేష్, తిప్పేస్వామి, నరహరి పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంకు చేరుకున్న వైపి రమేష్

### - ఇంటికెళ్లి పరామర్శించిన టిడిపి అభ్యర్థి అమిలినేని



శెట్టూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వై పి రమేష్ అనంతపురం అస్పత్రి నుండి కళ్యాణ దుర్గంలోని అయన వారి స్వగృహంకు చేరుకున్నారు. ఈ విషయం తెలుసున్న టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు వై పి రమేష్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం ఎలా ఉందని, అయన బాగోగులు అడిగి తెలుసున్నారు. అమిలినేని సురేంద్ర బాబు తో పాటు వందల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు వై పి రమేష్ ను పరామర్శించడానికి వచ్చారు.

## చంద్రబాబు సమక్షంలో టిడిపిలోకి చేరిన రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు



శెట్టూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నిన్న రాయదుర్గం నియోజకవర్గం కణేకల్ వచ్చిన టిడిపి అధినేత చంద్రబాబు ఆంజనేయులు కు కండువా వేసి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బోరంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయానికి శక్తీ వంచన లేకుండా పని చేస్తామని ఆయన తెలిపారు.

## రైల్వే డీజిల్ షెడ్‌లో టిడిపి ప్రచారం

గుత్తి, మేజనర్ న్యూస్ : ఆర్ఎస్ లోని రైల్వే డీజిల్ లోకో షెడ్ లో శనివారం ఎన్డీఏ అభ్యర్థి గుమ్మనూరు జయరాం సోదరుడు, ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షెడ్డులోనే వివిధ విభాగాల వద్దకు వెళ్లి రైల్వే అధికారులు, కార్మికులను ఆయన కలిశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణకు అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 74వ జయంతిని పురస్కరించుకొని స్థానిక పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద నాయకులు కేకును కట్ చేసి పంచిపెట్టారు.

లు : మండలంలోని బసినేపల్లి గ్రామంలో టిడిపి పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రామాంజి, నాగరాజు సమక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు చెందిన పలు కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. వారందరికీ గుమ్మనూరు నారాయణ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జక్కల చేరువు ప్రతాప్, గోవిందు ఎంపీటీసీ జె. నారాయణస్వామి, ఎంకే చౌదరి. నాయకులు రామచంద్ర యాదవ్, చిన్నరెడ్డి యాదవ్, ఎ వెంకటరాముడు, పి నారాయణస్వామి, పి. రవితేజ, పిల్లేల్లి కృష్ణయ్య, బర్దివలి, శ్రీకాంత్ చౌదరి, శ్రీనివాస్ చౌదరి, ప్రతాప్, గోవిందు, రంగారెడ్డి, బోర్ వెల్ నాగరాజు, ఎ పులికొండ, న్యాయవాది సోము, తదితరులు పాల్గొన్నారు.



## గుమ్మగట్ట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

### - కర్నాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయండి - జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మఘట్ట మండలం కె.పి.కుంట అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును ఆకస్మికంగా జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. గుమ్మఘట్ట మండలం కె.పి.దొడ్డి (కొత్తపల్లికుంట దొడ్డి) అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెహికల్ మూవ్మెంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. కర్నాటక నుండీ వచ్చే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసి ఏది అక్రమ రవాణా జరుగకుండా అడ్డుకట్ట వేయాలన్నారు. చెక్ పోస్టు గుండా వెళ్లొచ్చే రహదారికి ప్రత్యామ్నాయంగా ఉన్న దారులుపై ప్రత్యేక నిఘా వేసి అక్రమాలకు కళ్లెం వేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను కర్నాటక నుండీ మద్యం, డబ్బు మరియు ఎన్నికల తాయిలాలు అక్రమంగా ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెక్ పోస్టు గుండా వెళ్లొచ్చే వాహనాల తనిఖీలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని తనిఖీల్లో సిబ్బంది చెక్ చేయాల్సిన తీరుపై సూచనలు చేశారు. ఎన్నికల వేళ ఒసీజర్స్ పెంచాలన్నారు. గుమ్మఘట్ట పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పోలీసు స్టేషన్ రికార్డులను సమీక్షించారు. పెండింగు వారంట్లు, పెండింగు అరెస్టులు తొందరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ ఎన్నికలు ముగిసే వరకు ఎలాంటి హింసా ఘటనలకు, అల్లర్లకు తావు లేకుండా పాత కేసుల్లోని నిందితులు, ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, సమస్యాత్మక గ్రామాలలో ప్రతీ రోజు పర్యటించాలన్నారు. ప్రజలతో నేరుగా సమావేశమై సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. హింసాత్మక ఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పక్కాగా కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, గుమ్మఘట్ట ఎస్సై వెంకటేశులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేయడం కోసమే కళ్యాణదుర్గానికి వచ్చా... ఆశీర్వదించి గెలిపించండి

### - దుర్గం టిడిపి ఉమ్మడి అభ్యర్థి ఆమిలినేని సురేంద్రబాబు ప్రజలకు విజ్ఞప్తి

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అందుకు తనకు ఒక అవకాశం కల్పించాలని దుర్గం టిడిపి ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే సురేంద్రబాబు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కళ్యాణదుర్గంలో పాల్గొంటూ పాలు కాలనీలో సందర్శిస్తూ ఆయన ప్రజలకు వివరించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసమే నిరంతరం కచ్చితంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమంలో ప్రజలకు భరోసనిస్తూ ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గానికి అవసరమైన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కోసం నిరంతరం ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమం కోసం పాటుపడతామని అందులో భాగంగా దుర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కళ్యాణదుర్గంలో తనను ఎమ్మెల్యే గా గెలిపించి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసే విధంగా పార్టీకి కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి సురేంద్రబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కళ్యాణదుర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నిరూపిస్తానని ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ప్రజలకు హామీ ఇచ్చారు అయితే అందుకు అనుగుణంగా తనకు అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవకాశం కావాలంటే తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అదే తమ ప్రథమ కర్తవ్యం గా భావించి ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకొని తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా టిడిపి ఉమ్మడి అభ్యర్థి సురేంద్రబాబు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని ఈ సందర్భంగా ఆయన వివరించారు.



## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ప్రాకారోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహన అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శుక్రవారం వేకువ జామునే నరసింహ స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. శ్రీవారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమాణాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. తదుపరి సతీ సమేత శ్రీవారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. తదనంతరం నరసింహ స్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి ఉత్సవమూర్తుల ను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపం వద్ద కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర , దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

